


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 23 డిసెంబర్ 2025

పేజీలు 20




అనంతపురము అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో స్పందనలో కనిపించని సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు

# సంక్షేమ హాస్టళ్ల వార్డెన్ల డుమ్మా

జిల్లాలో అనేక మండల కేంద్రాల్లో స్పందనకే.. వెళ్లని వార్డెన్లు

పర్యవేక్షించని ఏఎస్‌డబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు

మండల తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లాలోని సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ శాఖల హాస్టళ్ల వార్డెన్లు డుమ్మా కొడుతున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరిష్కార వేదిక కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా మండల తహశీల్దార్ కార్యాలయాల్లో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ శాఖల అధికారులు వార్డెన్లు సమావేశాల్లో అనేక మార్లు పరిష్కార వేదిక కార్యక్రమాలకు హాజరు కావాలని వార్డెన్లకు ఆదేశాలు ఇచ్చారు.

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్

అనంతపురము అర్బన్‌లో పదుల సంఖ్యలో హాస్టల్స్ ఉన్నా..హాజరు కాని ఏ ఒక్క వార్డెన్

తప్పనిసరిగా హాజరుకావాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలు వార్డెన్లు బేఖాతార్

మిగతా 2లో

## పోలీస్ బ్యాడ్జ్ ఒక్కటే!! బాధ్యత అపారం!!

**అనంతపురం పీటీసీలో 692 మంది, ఎస్ సి టి కానిస్టేబుల్స్ శిక్షణకు శ్రీకారంమార్గనిర్దేశం చేసిన రేంజ్ డీఐజీ డా. షెముషి!!**




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : పోలీస్ యూనిఫారం ధరించడం ఒక ఉద్యోగం మాత్రమే కాదు అది సమాజంపై వేసుకున్న బాధ్యత అని అనంతపురం రేంజ్ డీఐజీ డా. షెముషి, స్పష్టం చేశారు. అనంతపురం పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పీటీసీ)లో పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్) 2025 బ్యాచ్‌కు సంబంధించిన 9 నెలల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ శిక్షణలో విశాఖపట్నం, ప్రకాశం, పశ్చిమ గోదావరి, గుంటూరు, విజయవాడ సిటీ మరియు ఎస్‌పిఎస్ నెల్లూరు జిల్లాలకు చెందిన మొత్తం 692 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఐజీ గారు శిక్షణార్థులకు మార్గనిర్దేశం చేస్తూ పోలీస్ సేవలో విలువలు, నైతికత, క్రమశిక్షణ ఎంత కీలకమో వివరించారు. "ఇది మీ జీవితంలో అత్యంత కీలక ఘట్టం" పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం గర్వకారణమని, అయితే ఆ గౌరవాన్ని నిలబెట్టుకోవడం మరింత బాధ్యత అని డీఐజీ తెలిపారు. పోలీస్ యూనిఫారం అందరికీ ఒకటేనని, హోదాలు వేరైనా పోలీస్ చిహ్నం మాత్రం అందరిదీ ఒక్కటేనని స్పష్టం చేశారు. పోలీస్ శాఖకు ప్రజలతో మొదటి సంప్రదింపు కేంద్రం కానిస్టేబులేనని, శాఖ ప్రతిష్ఠ ఎక్కువగా కానిస్టేబుల్ ప్రవర్తనపైనే ఆధారపడి

మిగతా 2లో




## వైద్యుడి సెల్ ఫోన్ మాయం..

**ఆలస్యంగా వెలుగు చూసిన వ్యవహారం....**

**ఆసుపత్రి లోని ప్రధాన కార్యాలయం లో మాయమైన సెల్ ఫోన్**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యుడి సెల్ఫోన్ మాయం అయిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రధాన కార్యాలయంలో మాయమైందని వైద్యుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆసుపత్రి లో హౌస్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న కడప జిల్లా కు చెందిన వైద్యుడు వ్యవహారం లో ఇబ్బందులు ఎదురు కావడం తో తనకు ఇబ్బంది ఏర్పడింది అని కార్యాలయాల్లో సంప్రదించాడు. దీంతో తాను అందిన నివేదిక ఆధారంగా వారికి నివేదికలను చూపించేందుకు సెల్ ఫోన్ వినియోగించాడు. దీంతో క్షణాల సమయంలోనే అతని సెల్ ఫోన్ మాయమైందని గుర్తించాడు. దీంతో కార్యాలయంలోని సిబ్బంది దానిని తస్కరించారని అతనికి అనుమానం కలిగింది. అప్పటినుంచి నగరంలోని పోలీస్ స్టేషన్ తో పాటు ఆసుపత్రి ప్రాంగణంలోని పోలీస్ స్టేషన్ లో అతను ఇబ్బందులు ఎదుర్కొంటూ చక్కర్లు కొడుతున్నాడు.

03

## సీఎం ప్రకటించిన దివ్యాంగులకు 7 వరాలు అమలు చేస్తాం

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు ప్రకటించిన 7వరాలను అమలుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వికలాంగ భవనంలో నందు నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల మనసున్న మరాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దివ్యాంగుల పట్ల ఉన్న అభిమానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 3వేలు ఉన్న ఫించన్ రూ. 6వేలకు పెంచారని,అలాగే రూ. 10వేలు, రూ. 15వేలు ఫించన్ అందజేస్తున్నారని, మీపై అభిమానం, ప్రేమ ఉన్న కారణంగానే ఫించన్లు అమలు చేస్తున్నారని, కానీ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రూ. 2వేల ఫించన్ 3వేలకు పెంచుకొంటూ పోయారని విమర్శించారు.



దివ్యాంగుల కోసం ప్రకటించిన ఏడు వరాల్లో నియోజకవర్గంలో వికలాంగులకు స్థానిక సంస్థల కోటాను అమలు చేస్తామని తెలిపారు. అనంతరం బుక్‌లెట్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ దుల్షాదున్నీసా, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, టిడిపి నాయకులు, కౌన్సిలర్లు కె.ఎస్. బహావుద్దీన్, సీఏ ఇస్మాయిల్, రమణ, మురళి, రాజశేఖర్‌బాబుతో పాటు దివ్యాంగులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## పెనుకొండ అటవీ ప్రాంతంలో డ్రోన్లతో పరిశీలన

**అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా**

**జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్**

మిగతా 4లో

## కరెంటోళ్ల జనబాటకు ఏపీఎస్పీడీసీఎల్ శ్రీకారం

**నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

04



## సమస్యల పరిష్కారానికి 'కరెంటోళ్ల జనబాట'

### జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో విద్యుత్ సమస్యలను నేరుగా గుర్తించి వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్తగా ప్రారంభించిన "కరెంటోళ్ల జనబాట" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ప్రారంభించారు. విద్యుత్ శాఖ సిబ్బంది ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్దేశిత గ్రామాలు, వార్డులలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, విద్యుత్ సరఫరా లోపాలు, సాంకేతిక సమస్యలు, ప్రజల ఫిర్యాదులను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారన్నారు. ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

## పరిటాల శ్రీనివాస్‌ను పరామర్శించిన ధర్మ తేజ




కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ : బ్రహ్మసముద్రం మండలం బొమ్మగాని పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పరిటాల శ్రీనివాస్‌కు గుండెపోటు రావడంతో అనంతపురం హాస్పిటల్‌కి తరలిస్తుండగా, సమాచారం తెలుసుకున్న టిడిపి యువ నాయకుడు ధర్మతేజ మార్గం మధ్యలో పరిటాల శ్రీనివాసులు పరామర్శించి, అధైర్య పడవద్దు ధైర్యంగా ఉండాలని, టిడిపి పార్టీ, మేము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్స్ శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

## సాంబశివరావుకు నివాళులు అర్పించిన..

### రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు



కళ్యాణదుర్గం మేజర్ న్యూస్: టీవీ9 అధినేత రజనీకాంత్ గారి తండ్రి సాంబశివరావు ఇటీవల మరణించారు విషయం తెలుసుకున్న రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, గుంటూరు పట్టణంలోని టీవీ9 అధినేత రజనీకాంత్ నివాసానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సాంబశివరావు ఆత్మ శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రార్థించారు. అనంతరం సాంబశివరావు చిత్రపటానికి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఘన నివాళులు అర్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వల్లూరి జయప్రకాష్, సత్యనారాయణ, కోలా రేణుకాదేవి, శ్రీనివాస్ రెడ్డి, దుర్గ ప్రసాద్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

## ఆశ్రయ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్...

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలో గల కోడిపల్లి గ్రామంలో ఆశ్రయ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ ఇబ్రహీం గ్రామంలో 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందుల అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాధర్, జిల్లా పార్లమెంట్ బీసీ నాయకులు నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా బట్టలు పంపిణీ చేసిన టిడిపి యువ నాయకులు

కంబదూర్ మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కలవారి చర్చిలో సోమవారం తెలుగు దేశం పార్టీ యువ నాయకులు దేవినేని ధర్మతేజ క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరి సోదరులకు దుస్తులను పంపిణీ చేశారు ఈ సందర్భం గా క్రైస్తవ సోదరులు యువ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డప్పు కళాకారుల సమస్యలను పరిష్కరించకపోతే డప్పుల మోత మోయిస్తాం

### కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఒనల్లప్ప పిలుపు.



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం మాదవ జిల్లా మహాసభలు ఏఆర్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగాయి. 18 మండలాల నుంచి 620 మంది డప్పు కళాకారులు పాల్గొన్నారు. డప్పులతో గ్రామ పంచాయితీ ఆఫీసు నుండి అంబేద్కర్ విగ్రహం కు వచ్చి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కళాకారులకు పింఛన్ మంజూరు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన అన్నారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం



కనగానపల్లి మేజర్ న్యూస్ : రాప్తాడు మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల మండల అధికారులు తప్పకుండా హాజరు కావాలని సమస్యలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆమె తెలిపారు.

# పోలీస్ బ్యాడ్జ్ ఒక్కటే!!

» మొదటి పేజీ తరువాయి

ఉంటుందని అన్నారు. నేరాల నిరోధమే కాకుండా ప్రజల శాంతి భద్రతలు, సామాజిక ప్రశాంతతను కాపాడడం కూడా కానిస్టేబుల్ ముఖ్యమైన బాధ్యతలని గుర్తు చేశారు. చట్టాలపై సంపూర్ణ అవగాహన అవసరంభారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక్ సురక్షా సంహిత భారతీయ సాక్ష్య అధినియమం తో పాటు ప్రత్యేక స్థానిక చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కులం, మతం, వర్గం అనే భేదాలు లేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలని హితవు పలికారు.క్రమశిక్షణ , అంతరాత్మ నుంచే రావాలిక్రమశిక్షణ పై నుంచి రుద్దితే రాదని, అది పోలీస్ వ్యక్తిత్వంలో భాగంగా ఉండాలని అన్నారు. బలహీన వర్గాల పట్ల సహానుభూతి కలిగి ఉండటం, మహిళల పట్ల ఎటువంటి దుర్వ్యవహారం జరగకుండా చూడటం పోలీస్ బాధ్యతగా పేర్కొన్నారు. నిజాయితీనే నిజమైన బహుమతిఅవినీతికి పూర్తిగా దూరంగా ఉండాలని, నిజాయితీగా విధులు నిర్వహించినప్పుడే నిజమైన మనశ్శాంతి లభిస్తుందని డీఐజీ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడమే పోలీస్ శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఒకరి తప్పిదం మొత్తం శాఖకు చెడ్డ పేరు తెస్తుందని, అదే విధంగా ఒకరి మంచి ప్రవర్తన శాఖకు గౌరవం తీసుకువస్తుందని హెచ్చరించారు. శిక్షణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధికారులు.ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ జె. మల్లికార్జున వర్మ (అదనపు ఎస్పీ రిటైర్డ్), పీటీసీ వైస్ ప్రిన్సిపాల్ డీఎస్పీ ఆర్. వాసుదేవన్, ఇండోర్ విభాగం డీఎస్పీలు వై. హరినాథ రెడ్డి, జి. అల్లాబక్ష్, ఫీల్డ్ ట్రైనింగ్ డీఎస్పీ వై. రవీంద్రనాథ రెడ్డి, డీటీసీ డీఎస్పీ ఎం. సూర్యనారాయణతో పాటు పీటీసీ, డీటీసీ సిబ్బంది పాల్గొన్నారు.సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో అడుగుపెట్టిన 692 మంది శిక్షణార్థులకు ఈ 9 నెలల శిక్షణ భవిష్యత్తు పోలీస్ జీవితానికి పునాదిగా నిలవనుంది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంక్షేమ హాస్టళ్ల వార్డెన్ల డుమ్మా

» మొదటి పేజీ తరువాయి

ఆదేశాలు ఇచ్చిన తొలి నెలలో మాత్రమే కొందరు వార్డెన్లు తహశీల్దార్ కార్యాలయాల్లో పరిష్కార వేదికకు హాజరయ్యారు. మళ్లీ షరా మామూలే..ఉన్నతాధికారులు ఆదేశాలు మాకు కాదులే... మమ్మల్ని ఎవరు అడగరులే అనుకున్నారో ఏమో.. వార్డెన్లు అసలు తహశీల్దార్ కార్యాలయాల వైపు కన్నెత్తి చూడటం లేదు. పర్యవేక్షించాల్సిన ఏఎస్‌డబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు గాలికి వదిలేశారు. అనంతపురము అర్బన్ పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖలో దాదాపు 10 హాస్టళ్లు, బీసీ సంక్షేమ శాఖలో 12 హాస్టళ్లు, గిరిజన సంక్షేమ శాఖ 3 హాస్టళ్లు ఉన్నాయి. ఇందులో ఏ ఒక్క వార్డెన్ కూడా సోమవారం అనంతపురము అర్బన్, రూరల్ తహశీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించిన పరిష్కార వేదిక కార్యక్రమంలో కనిపించలేదు. ఉన్నతాధికారుల ఆదేశాలు ఏ మాత్రం వార్డెన్లు లెక్క చేస్తున్నారో అర్థమవుతుంది. వారంలో ఒక్క రోజు పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరయ్యేందుకు వార్డెన్లకు తీరికలేకపోవడం విడ్డూరం. జిల్లాలోని కళ్యాణదుర్గం, తాడిపత్రి, ఉరవకొండ, గుత్తి డివిజన్ పరిధిలోని మండలాల్లోని పలువురు హాస్టళ్ల వార్డెన్లు స్పందనకే కార్యక్రమాలకే వెళ్లడం లేదని సమాచారం. జిల్లాలోని మండల తహశీల్దార్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలిస్తే చాలు.. ఏ హాస్టల్ వార్డెన్లు స్పందన కార్యక్రమాలకు, ఎన్ని వారాలు, నెలలు వెళ్లలేదో తెలిసిపోతుంది. పరిష్కార వేదికకు హాజరు కాని వార్డెన్లపై ఆయా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## పాత ఊరులో కుక్కల స్వైర విహారం: బెంబేలెత్తుతున్న జనం!



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : అనంతపురం పాత ఊరు ప్రాంతంలో వీధి కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చింది. ముఖ్యంగా నీలం థియేటర్, ఎస్బిఐ బ్యాంక్ పరిసరాల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ పాదచారులను, వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాల వెంట పడటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చిన్న పిల్లలు బయటకు రావాలంటేనే తల్లిదండ్రులు భయపడే పరిస్థితి నెలకొంది. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, కుక్కల బెడద నుండి తమకు విముక్తి కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

## నీట్‌లో మెరిసిన గార్లదిన్నె విద్యార్థి



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : షేక్ మహమ్మద్ అఫ్నాన్ గార్లదిన్నె గ్రామానికి చెందిన ఖమ్రుల్ హుదా హాఫీజ్ సాబ్ కుమారుడు, ఈసారి నీట్ పరీక్షల్లో OC కేటగిరీ లో 480 మార్కులు సాధించి శ్రీకాకుళం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించడం గర్వకారణం. ఈ విజయాన్ని పురస్కరించుకుని అల్ హమీద్ ఫౌండేషన్ ఆ యువకునికి ప్రోత్సాహకంగా రూ.10,000 నగదు పురస్కారం కాలేజీ బ్యాగ్‌ను అందించ డమే కాకుండా, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించింది.ఈ సందర్భంగా సిపిఐ జాఫర్, మేయర్ వసీం, సూఫీ ఖాజా హుస్సేన్,అజీజ్, అల్ హమీద్ ఫౌండేషన్ వసీమ్ అక్రమ్ యువ విద్యార్థి తండ్రికి అభినందించి, గార్లదిన్నె ప్రాంతం నుండి వెలువడిన ఈ మెడికల్ సీటు విజయం మరెంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమాజ సేవలో భాష్యం విద్యార్థులు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జీసస్ నగర్ భాష్యం విద్యాసంస్థల విద్యార్థులు రామ్ నగర్ లోని సురక్ష సేవా సమాజ్ గల అనాథ వృద్ధులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్స్ ఇచ్చి ఆ చిన్నారులు తమ సేవా భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ.. భాష్యం స్కూల్లో మాత్రమే విలువలతో కూడిన విద్యను, విద్యార్థి దశ నుండి సమాజ సేవ స్ఫూహను అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ భాష్యం రామకృష్ణగారు, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, అనంతపురం జిల్లా జెడ్ ఈ ఓ రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేత..



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ఓ క్యాన్సర్ బాధితురాలికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. శ్రీ సత్యసాయి జిల్లా, ఎన్ పి కుంట మండలం, గవకన్నపల్లి ప్రాంతానికి సావిత్రమ్మ గత ఏడాదిగా క్యాన్సర్ తో ఇబ్బంది పడుతూ కిమోథెరపీలో ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ సహాయాన్ని కోరారు. ట్రస్ట్ సభ్యులు అరుణ పుట్టినరోజు సందర్భంగా వారి భర్త మలగవేలి లక్ష్మిరెడ్డి, వారి కుటుంబ సభ్యులు సహకారంతో అనంతపు రంలోని ఆదర్శనగర్ పుట్టినిల్లు ఆశ్రమంలో సావిత్రమ్మకు రెండు నెలలకు సరిపడా 35 రకాల నిత్యవసర వస్తువులు, ఒక బియ్యం ప్యాకెట్ అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సావిత్రమ్మ కుమారుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రెడ్డిపల్లిలో పెద్దమ్మ జాతర

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామం లో పెద్దమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామ దేవత పెద్దమ్మ తల్లిని తెల్లవారుజామునంటే వివిధ కార్యక్రమాలతో ప్రత్యేక పూజలతో కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేననీ వారు తెలిపారు.

## యువకుడి నేత్రదానం



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : నగరంలోని వి.అరుణ్ కుమార్ వయసు 33 సంవత్సరాలు ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఆయనను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కు తరలించగా మార్గమధ్యంలోనే చనిపోయాడని డాక్టర్లు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులైన భార్య జయశ్రీ ,బావబామ్మర్ది మోహన్ కుమార్ లకు ప్రముఖ ఎల్వీ ప్రసాద్ నేత్రాలయం టెక్నీషియన్ మరియు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సుంకర రమేష్ నేత్రదానంపై అవగాహన కల్పించడం జరిగింది. వారు నేత్రదానానికి అంగీకరించి నేత్రదాన అంగీకార పత్రాలపై సంతకాలు చేసి ధ్రువీకరణ తెలపడం జరిగింది . నేత్రదానం చేసిన వి అరుణ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని నేత్రదానం వల్ల మరొకరికి చూపు ప్రసరించే అవకాశాన్ని కల్పించాలని. ఇదొక గొప్ప దానమని స్వచ్ఛందంగా నేత్రదానం చేసినందు గారు వారి కుటుంబ సభ్యులకు ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి యాజమాన్యం కు సంబంధించిన ప్రశంస పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

# అనంతపురం పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల వేదికకు 109 పిటీషన్లు

### తక్షణ చర్యలకు డీఎస్పీ ఆదేశాలు

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 109 పిటీషన్లు అందాయి.జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం మహిళా విభాగం డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా ప్రజల నుంచి పిటీషన్లను స్వీకరించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ కల్పిస్తూ వారి సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు.డీఎస్పీ మహబూబ్ బాషా పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి, ప్రతి ఫిర్యాదును లోతుగా పరిశీలించారు. సమస్యల తీవ్రతను బట్టి అక్కడికక్కడే



సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన చర్యలు ఉండాలన్నారు.ఈ వేదికకు వచ్చిన పిటీషన్లలో ప్రధానంగా భార్యాభర్తల మధ్య గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, ఆస్తి తగాదాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అధికంగా నమోదయ్యాయి. ప్రజల సమస్యలను పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యతతో పరిగణిస్తుందని, ప్రతి పిటీషన్‌కు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ప్రజలకు న్యాయం చేరువయ్యేలా, పోలీసు శాఖ ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలకు పరిష్కారం చూపుతున్న ఈ కార్యక్రమం ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.

# వైద్యుడి సెల్ ఫోన్ మాయం..

▸▸ మొదటి పేజీ తరువాయి

కానీ అతనికి మాత్రం సెల్ ఫోన్ లభించక తీవ్ర అవస్థలు పడుతున్నారు. తనకు సంబంధించిన పూర్తి వివరాలు అందులోనే ఉన్నాయని తనకు తన సెల్ఫోన్ అందించండి మహాప్రభువు అంటూ తీవ్ర ఆవేదనతో వేడుకుంటున్నా డు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఇలాంటి వ్యవహారాలు రోజురోజుకు అధికమైతున్నయని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# నగరపాలక సంస్థ గ్రీవెన్స్ కు 4 అర్జీలు



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్కు 4 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి ఉప కమిషనర్ డాక్టర్ పావని ఎస్ ఈ రాజ శేఖర్ తెలిపారు

# అరటి రైతులకు సువర్ణ అవకాశం

### కల్పిస్తున్న జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి



**నార్పల మేజర్ న్యూస్ :** భారతదేశంలో అరటి అభివృద్ధి చెందుతున్న శుభ సమయంలో రైతులకు సువర్ణ అవకాశం కల్పించిన ఉద్యాన శాఖ అధికారులు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిస్టిక్ హార్టికల్చర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మండల హార్టికల్చర్ ఆఫీసర్ పలు గ్రామాలను సందర్శిస్తూ గడ్డంనాగేపల్లి గ్రామానికి చెందిన రైతులతో హార్టికల్చర్ అధికారి నెట్టికంటయ్య మాట్లాడుతూ అరటి గెలకు పాలిటిన్, నాన్ – ఓవెన్ (అల్లినది కాదు )వీటిని తొడగడం ద్వారా అరటిగెలకు తెగుళ్ళు, వ్యాధులు అలాగే పర్యావరణ నష్టం నుండి రక్షించడానికి మరియు పండ్ల నాణ్యత,దిగుబడిని మైక్రోక్లైమేట్‌ను సృష్టిస్తాయి, ఎండలో కాలడం లేదా రాలిపోవడం వల్ల వచ్చే మచ్చలను నివారిస్తాయి, మరియు అరటి గెల బరువును 20–30% వరకు మెరుగుపరచడానికి తోడ్పడతాయని తెలిపారు.అలాగే ఉద్యాన శాఖ ద్వారా అరటి గెలకు కవర్లు వేయడం ద్వారా ఒక ఎకరానికి 10000/- రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. గరిష్టంగా 5 ఎకరాల వరకు ఇవ్వడం జరుగుతుంది. అరటి రైతులకు పలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు అరటి రైతులు తదితరులు పాల్గొన్నారు. ఆసక్తి గల రైతులు సమీప రైతు సేవ కేంద్ర ము లేదా ఉద్యాన శాఖ అధికారిని సందర్శించాలని తెలిపారు.

# సీతారామాంజనేయులుకు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో అభినందనల వెల్లువ



**యాడికి, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు హెచ్ఎం గా పనిచేస్తున్న సీతారామాంజనేయులుకు మండల విద్యాధికారి 2 అదనపు బాధ్యతలు అప్పగించినందున ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఆయనను అభినందించడమైనది. ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధి కోసం పాటు పడడానికి మా సంఘ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలుపడం అయినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామంజి, ప్రధాన కార్యదర్శి నూర్ మహమ్మద్, జిల్లా కౌన్సిలర్ నబి రసూల్, గౌరవాధ్యక్షులు జయప్రసాదరావు, సంఘ సభ్యులు రవికుమార్, వారిస్, చంద్రశేఖర్, రామాంజనేయులు, కృష్ణమూర్తి, జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చర్చిని తొలగించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** బుక్కరాయసముద్రం మండలం రేగడి కొత్తూరు గ్రామంలో నిర్మించిన అక్రమ చర్చిను తొలగించాలని సోమ వారం జిల్లా కలెక్టరేట్లో నిర్వ హించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు బిజెపి జిల్లా అధ్య క్షులు కొనకొండ్ల రాజేష్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హిం దూ చైతన్య వేదిక విశ్వేశ్వర్ రెడ్డి , జానగానికాటమయ్య విశ్వహిందూ పరిషత్ సభ్యులు, హిందూ సంఘాలు రేగడి కొత్తూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పలు క్రీడలలో రాష్ట్రస్థాయికి ఎన్నికైన యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**యాడికి, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 10 మరియు 8వ తరగతికి చెందిన ఐదు మంది విద్యార్థులు వాలీబాల్, యోగ, బీచ్ వాలీబాల్ క్రీడల యందు రాష్ట్రస్థాయికి ఎన్నిక కాబడి అందులో అండర్ 14 క్రింద వాలీబాల్ పోటీలలో 8వ తరగతికి చెందిన ఎస్ మణికంఠ నెల్లూరు నందు జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో విజయం అందుకుని జాతీయస్థాయిలో జనవరి 4న జరగబోయే హిమాచల్ ప్రదేశ్ డెహ్రాడూన్ నందు పోటీలలో పాల్గొనబోతున్నాడు. ఈ విజయానికి కారకులైన పీడీలు చంద్రకళ, శివ శంకర్ మరియు విజేత ఎస్ మణికంఠను ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు, శ్రీనివాస్ యాదవ్ ఉపాధ్యాయ సిబ్బంది అభినందించడమైనది. 500 మంది విద్యార్థులు ఉన్న మా పాఠశాల యందు చాలామంది విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి ఉన్నప్పటికీ తగినంత క్రీడలకు సంబంధించిన మెటీరియల్ లేనందువలన పిల్లలకు న్యాయం చేయలేకపోతున్నామని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి పిల్లల క్రీడాభివృద్ధి కోసం సహకరించినట్లయితే మంచి ఫలితాలు సాధిస్తామని పీడీలు చంద్రకళ శివశంకర్ కోరడమైనది.

# మట్కా బీటర్ల అరెస్ట్ - రూ. 50,910 నగదు, మట్కా చీటీలు స్వాధీనం

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు క్రాస్ వద్ద ఇద్దరు మట్కా బీటర్లను అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. చుక్కలూరు క్రాస్ వద్ద మట్కా ఆడుతున్నట్లు సోమవారం సమాచారం రాగా పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరినీ అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు . వారి వద్ద నుంచి రూ. 50,910 నగదు, మట్కా చీటీలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# కొత్త ఉపాధి బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు



**యాడికి, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కొత్త బిల్లును ఉపసంహరించాలని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా స్పందించాలని ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో సోమవారం డిమాండ్ చేశారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జీవో కాపీలను దగ్ధం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధి హామీ కూలీలకు అన్యాయం జరుగుతోందని రాష్ట్రవ్యాప్తంగా విపక్షాలు కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి, "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్, మిషన్ అజీవిక గ్రామీణ్" అనే కొత్త బిల్లును తెచ్చిందని ఆరోపిస్తున్నారు. ఈ కొత్త బిల్లుతో ఉపాధి హామీ కూలీలకు లాభం ఏమి ఉందని, సగటు వేతనం 240 రూపాయలకు తగ్గించడంతో పాటు పని దినాల హామీ బలహీనపడు తోందని విమర్శించారు. రాష్ట్రాలపై ఆర్థిక భారం పెంచే విధంగా కేంద్రం చర్యలు తీసుకువెళ్తోందని, ఇప్పటికే రాష్ట్రానికి ప్రతి ఏడాది దాదాపు 10 వేల కోట్ల వ్యయం అవసరమయ్యే పరిస్థితుల్లో ఈ నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలు, నిపుణుల సూచనలు తీసుకోకుండా ఈ బిల్లును ఆమోదించడం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. తక్షణమే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ప్రతాపరెడ్డి కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బషీర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండ రాఘవ, సిపిఐ నాయకులు గడిదే శివన్న, నబి రసూల్, రామ సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, పెద్దరాజు, సిపిఎం నాయకులు మోహన్, నారాయణ స్వామి పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పేరు మార్పుపై వామపక్షాలు ధర్నా




**గుత్తి, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని నిరసిస్తూ సిపిఎం సిపిఐ నేతలు సోమవారం గాంధీ కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ పేరును తొలగించడం అవమానమని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే పేరు మార్పిపై తీసుకున్న నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీజీ పేరును కొనసాగించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం నాయకులు రాందాసు, నిర్మల రమేష్, రాజాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన నాగరత్నమ్మ



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల ప్రజా పరిషత్ ఇన్చార్జి ఎంపిపి గా నాగరత్నమ్మ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మునివేలు, ఎంపీడీవో విజయభాస్కర్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ అభివృద్ధికి మేము ఎల్లవేళలా సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు బొమ్మనహాళ్ మండల కన్వీనర్ ఆర్ రామాంజనేయులు, ఎంపీటీసీ రామకృష్ణ, జడ్పిటిసి లోకేష్, వైఎస్ఆర్సిపి నాయకులు పంపాపతి, ఆనంద రెడ్డి, ఎంపిపి నాగరత్నమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రామానుజన్‌కు ఘన నివాళులు..

**గుత్తి, మేజర్ న్యూస్ :** గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ కు సోమవారం నివాళులర్పించారు. పట్టణంలోని ఫుట్బాల్ గ్రౌండ్ దగ్గర ఉన్న పెన్షనర్స్ భవనంలో పెన్షనర్స్ అసోసియేషన్ కోశాధికారి కుల్లాయి బాబు ప్రెసిడెంట్ స్వరాంజ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు గణిత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మనహాల్ ఇన్చార్జ్ ఎంపీపీగా తొలి సంతకం



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మన హల్ మండల ప్రజాపరిషత్ ఇన్చార్జ్ ఎంపీపీగా కే నాగరత్నమ్మ సోమవారం బాధ్యతలు చేపట్టి తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు ఆమెకు పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## జేఎన్టీయూలో ప్రపంచ ధ్యాన దినోత్సవం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం సెమినార్ హాలు లో ఆదివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కళ్యాణి రాధా ఆద్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర హాజరయ్యారు. ద్యానం గురించి దాని యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు, అధ్యాపకులతో కొన్ని అతి ముఖ్యమైన ఆసనాలను చేయించి విద్యార్థులకు వారి భవిష్యత్, సమాజానికి ఎంత ముఖ్యమో విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెనుకొండ అటవీ ప్రాంతంలో డ్రోన్లతో పరిశీలన

**అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా**
**జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్**



**పెనుకొండ, మేజర్ న్యూస్:** పెనుకొండ పరిసర అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ నిర్వహించింది. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గిస్తూ ఈ డ్రోన్ ఆపరే షన్ను చేపట్టినట్లు పెనుకొండ పోలీసులు తెలిపారు. ఆదివారం డ్రోన్ ద్వారా అటవీ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, అనుమానాస్పద గా కనిపించే చలనాలను రికార్డు చేయడం జరిగింది.పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, సాంకేతిక బృందాల సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాస్ విద్యానికేతన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో కరెస్పాండెంట్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు సుమా, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22, మనదేశంలో విద్యాసంస్థలలో జాతీయ గణిత దినోత్సవం గా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ గణితం మేధావిగా గొప్ప శాస్త్రవేత్తగా భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. శ్రీనివాస రామానుజన్ పాటు ఎంతోమంది గొప్ప మేధావులు గురించి వారు చేసిన సేవలను గురించి ప్రశంసించారు. విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన గణిత కృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు సుమా శ్రీనివాసులు, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.





## కరెంటోళ్ల జనబాట"కు ఏపీఎస్పీడీసీఎల్ శ్రీకారం

**నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి**
**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) కరెంటోళ్ల జనబాట పేరిట మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో కరెంటోళ్ల జనబాట పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడమే ధ్యేయంగా కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం, శుక్రవారం విద్యుత్ శాఖలో కింది స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు నిర్దేశిత గ్రామాల్లో పర్యటించాలని, 11 కేవీ లైన్లు, ఎల్టి లైన్లు, వ్యవసాయ విద్యుత్ లైన్ల పరిశీలన, క్రిందకు వేలాడే విద్యుత్ తీగలను సరిచేయడం, వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాల గుర్తింపు, మార్పు చేపట్టడం చేయాలన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిన్నెల ఎత్తును పెంచడం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు, పాఠశాలలు, అంగన్వాడీ ప్రాంగణాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం చేయాలని, ఫలితంగా వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని తెలిపారు. రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం, స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు కూడా కరెంటోళ్ల జనబాట కార్యక్రమం దోహదపడనుందని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు డయల్ యువర్ సీఎండీ (8977716661)కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రతి సోమవారం ఉదయం 8:30 గంటల నుంచి 9:30 గంటల వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యుత్ సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్ 1912 లేదా 1800 425 155333ను ఉపయోగించుకోవాలన్నారు. ఇంధనం పొదుపు చేద్దాం.. భావితరాలకు వెలుగునిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డీఈఈ, ఏఈ మహబూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు.





## బెలుగుప్పలో ఘనంగా శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు

**పుర వీధుల్లో శ్రీ కనకదాస ఉత్సవ విగ్రహం ఊరేగింపు**
**పాల్గొన్న అనంతపురం కురుబ సంఘ నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప గ్రామంలో శ్రీ భక్త కనకదాస ఉత్సవ కమిటీ, కురుబ పెద్దలు ఆధ్వర్యంలో కురుబల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం స్థానిక కంబళి సొసైటీ ఆవరణము నందు కనకదాస విగ్రహానికి మరియు రేవన సిద్దేశ్వర స్వామి చిత్రపటానికి ఉదయం నుండి కుల గురువులు ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు పంపపతి వడియార్ ఉత్తరాధికారి శ్రీ మృత్యుంజయ వడియా ర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కురుబ సోదరులు, సోదరీమణులు పూజలో పాల్గొన్నారు. సాయంత్రం వాహనానికి పూలతో ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శ్రీ కనకదాస ఉత్సవ విగ్రహాన్ని ఉంచి వాహనం ముందు మహిళలు చిన్నారులు, హారతులతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కురువ సంఘ కుల పెద్దలు అనంతపురం రాజహంస శ్రీనివాస్, బోరంపల్లి ఆంజనేయులు చాలామంది ప్రముఖులు రావడం జరిగింది. వారికి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూలమాలవేసి సాల్వతో ఘనంగా సన్మానించారు. అలాగే బెలుగుప్పలో కురుబ సహోదరులు వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి కూడా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డోలు వాయిద్యాలతో, కురుబరో నావ కురుబరో అనే పాటకు యువకులు నృత్యాలు చేసుకుంటూ, టపాసులు పేల్చుకుంటూ కనకదాస ఉత్సవ విగ్రహాన్ని పురు వీధుల గుండా గ్రామమంతా ఊరేగించారు. అనంతరం వచ్చిన వారికి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై శివ, ఏఎస్ఐ రామదాసు పోలీసులు మోహన్, శివ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకదాస ఉత్సవ కమిటీ సభ్యులు, కురుబ సోదరులు, సోదరిమణులు పాల్గొన్నారు.

## జ్యువెల్లరీ వ్యాపారులు తూకపు ప్రమాణాలు పాటించాలి

**ప్రతిఏటా తూనిక యంత్రాలను వెరిఫికేషన్ చేయించుకోవాలి**
**అవగాహన కల్పించిన లీగల్ మెట్రాలజీ శాఖ సీఐ వై.జి. శంకర్**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** జ్యువెల్లరీ (బంగారుషాపు) వ్యాపారులు తప్పని సరిగా తూకపు ప్రమాణాలను పాటించాలని, ప్రతి ఏటా తూనిక యంత్రాలను తప్పనిసరిగా లీగల్ మెట్రాలజీ శాఖతో వెరిఫికేషన్ చేయించుకోవాలని లీగల్ మెట్రాలజీ శాఖ సీఐ వై.జి.శంకర్ తెలిపారు. " జాతీయ వినియోగ దారుల సేవలో.. లీగల్ మెట్రాలజీ శాఖ" కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని న్యూ రోడ్డులో ఉన్న బంగారు వ్యాపారులకు ఆయన అవగాహన కల్పించారు. షాపుల్లో నకిలీ బంగారం, తక్కువ స్వచ్ఛత కలిగిన బంగారం అమ్మకూడదన్నారు. బంగారం కొనుగోలు చేసిన వినియోగదారులకు బంగారం



ధరలతో పాటు రెడిమేడ్ ఆభరణాల్లో ఉండే రాళ్లు, సిల్వర్, కాపర్ వంటి ధరలను కూడా విడివిడిగా బిల్లులో చూపించాలన్నారు. హాల్ మార్క్ ఉన్న బంగారాన్ని మాత్రమే అమ్మాలని, ఇదే స్వచ్ఛతకు నిదర్శనమన్నారు. లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా ధృవీకరించబడిన తూనిక యంత్రాలను మాత్రమే ఉపయోగించాలని, దానికి సీల్ తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బంగారం కొనుగోలు చేసే వినియోగదారులకు తూనికలు, కొలతల్లో జరిగే మోసాల నుండి రక్షించి, సరైన నాణ్యత, పరిమాణంలో బంగారం అందేలా చూడడమే ఈ అవగాహన లక్ష్యం అన్నారు. అంతకు ముందు పాత బస్టాండ్ లో వేరుశనగ ఇతర పంటల, దాన్యాలను కొనుగోలు చేసే వ్యాపారి కొండాపురం రోషన్ షాపును తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. తూనికల్లో మోసాలు చేస్తున్నట్లు రైతుల నుండి అందిన సమాచారం మేరకు గత నెలలో షాపును తనిఖీ చేసి, తూకాల్లో మోసాలకు పాల్పడినట్లు రుజువు కావడంతో రూ.30 వేలు అపరాధ రుసుం విధించామన్నారు. అయినా ఆయన వ్యాపార ధోరణి మారలేదని తెలియడంతో సోమవారం కూడా తనిఖీలు చేసినట్లు తెలిపారు. మోసాల్లో తూకాలు చేస్తున్న త్రాసుకు సంబంధించిన డిజిటల్ మిషన్ ను స్వాధీనం చేసుకుని, రూ.10వేలు అపరాధ రుసుం విధించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార మరియు జ్యువెల్లరీ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ గని, జ్యువెల్లరీ సంఘం అధ్యక్షులు కంసలి నాగరాజు తో పాటు బంగారు షాపుల వ్యాపారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సహాయకురాళ్ల పోస్టులకు

# దరఖాస్తులు చేసుకోండి

### సీడీపీఓ రాధిక



**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో వివిధఅంగన్వాడీ సెంటర్ల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకురాళ్ల (ఆయా) పోస్టులకు ఈ నెల 22 నుంచి 30వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని కదిరి ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక తెలిపారు. కదిరి పట్టణంలోని జామియా మసీదు ఎస్సీ అభ్యర్థి, కొలిమి ఏరియా బీసీ–సీ, నంబులపూలకుంట మండలంలోని పి. కొత్తపల్లి (బీసీ–బి), తాటిమానుగుంత (బీసీ– బి), ఎదురుదొన (ఓసీ), తలుపుల మండలంలోని కొవ్వూరివాండ్లపల్లి ఓసీ అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. మహిళా అభ్యర్థులు 21 నుంచి 35 సంవత్సరాల లోపు వారు, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, అలాగే స్థానిక నివాసం ఉండాలని, ఈ నెల 30వ తేదీలోగా ఆన్‌లైన్ నందు దరఖాస్తులు చేసుకోవాల్సివుంటుందన్నారు. ఇతర వివరాల కోసం కదిరి సీడీపీఓ కార్యాలయంలో అభ్యర్థులు సంప్రదించవచ్చున్నారు.

### దళారులను నమ్మవద్దండి.. సీడీపీఓ

ఆయా గ్రామాలకు చెందిన మహిళా అభ్యర్థులు తాము పోస్టులు మంజూరు చేస్తామని చెప్పి వసూళ్లకు పాల్పడవచ్చని, మాయ మాటలు చెప్పేవారి నమ్మవద్దని సీడీపీఓ రాధిక పేర్కొన్నారు. అభ్యర్థుల సర్టిఫికెట్స్, ఇంటర్వ్యూల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత: నూతన సిఐ సునీత



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ముదిగుబ్బ రూరల్ సీఐ కార్యాలయం పరిధిలో శాంతి భద్రత పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి ప్రాధాన్యత ఇస్తామని సోమవారం రూరల్ సీఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన సునీత తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నూతన ఎస్సై గోపాలకృష్ణ బాధ్యతల స్వీకరణ



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల నూతన ఎస్సైగా గోపాలకృష్ణ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. పెనుగొండ నియోజకవర్గంలోని రొద్దం మండలంలో విధులు నిర్వహిస్తున్న బదిలీపై అమడగూరు మండలానికి రావడం జరిగిందన్నారు. ఇక్కడ విధులు నిర్వ హిస్తున్న బి.సుమతి గాండ్లపెంట మండ లానికి బదిలీపై వెళ్లారు. నూతన ఎస్సై మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న అమడగూరు మండలంలో ఎవరైనా ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సుమతి



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:-** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు సోమవారం ఎస్సై సుమతి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమడగూరు పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా గాండ్లపెంట పోలీస్ స్టేషన్ కు ఎస్ఐగా బదిలీ కావడం జరిగిందని, మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ ఐ తెలిపారు.

## నూతన ఎస్సైచెన్నయ్య బాధ్యతలు స్వీకరణ



**తలుపుల , మేజర్ న్యూస్:**తలుపుల మండల నూతన ఎస్సైగా చెన్నయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం బాధ్యతలు స్వీకరి చారు. నల్లమాడ పోలీస్ స్టేషన్లో ట్రైనింగ్ ఎస్సైగా ఉండి బదిలీపై తలుపులకు వచ్చారు. మొట్టమొదటిసారిగా తలుపుల పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్సై కు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

## పేదల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

◆ నియోజకవర్గంలో 275 మందికి రూ. 2.75కోట్లకుపైగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

◆ బాబాయి హత్యను అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చాడు

◆ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్‌న్యూస్ :** పేదల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొంటోందని, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకానికి అధికంగా నిధులు కేటాయిస్తోందని,ఇంకాఎవరైన ఆ పరిధిని దాటి నిధులు ఖర్చుచేసుకొన్న వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా నందు సీఎంఆర్ఎఫ్ కింద 22 మందికి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో 18 నెలలో కాలంలో నియోజకవర్గంలో 275మందికి 2.75కోట్ల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని,ప్రతి వారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తుంటే కళ్లుండి చూడలేని వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ పార్టీ నాయకులు అని, అందుకే 11 సీట్లకు పడిపోయిందని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డినే ఓ ఫేక్ రాజకీయ నాయకుడని, వైసీపీనే ఫేక్ పార్టీ అంటూ ఎమ్మెల్యే విమర్శించారు. పీపీపీ విధానంతో మెడికల్ కళాశాలలను నిర్మిస్తుంటేదానిని విమర్శిస్తూ కోటి సంతకాలు అంటూ జగన్మోహన్‌రెడ్డికి, ఆ పార్టీ నాయకులు ఏ నియోజకవర్గంలో ఎన్ని సంతకాలు చేశారో చెప్పలేని దుస్థితి అని విమర్శించారు. కోటి సంతకాలే ఫేక్ అని ఎద్దేవా చేశారు. జగన్మోహన్‌రెడ్డికి న్యాయ వ్యవస్థపై నమ్మకం లేదని, అందుకే ఆయన కోర్టులకు వెళ్లరని, కోర్టుకు వెళ్లినా గుంపునేసుకొని వెళ్తారని విమర్శించారు. తనపై పెట్టిన కేసులు కక్షతోనే పెట్టారని, తాను అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని చెబుతాడని, ఆయన సచ్చీలుడు అయితే తన కేసులు త్వరితగతిన తేల్చాలని పిటిషన్ పెట్టుకొని విచారణ చేయాలని కోరితే..జగన్మోహన్‌రెడ్డి సచ్చీలత బయటపడుతుందన్నారు. తండ్రి చనిపోతే జగన్మోహన్‌రెడ్డి సంతకాలు సేకరించారని, కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి వైసీపీ పార్టీ పేరిట ఓదార్పు యాత్ర చేపట్టాడని, ఆ సింపథితో 65 సీట్లు గెలిచారని, బాబాయిని హత్యతో చంద్రబాబు నాయుడుపైకి నెట్టేసి నారాసుర రక్త చరిత్ర అంటూ ప్రజల్లో సానుభూతికి సృష్టించుకొన్నాడన్నారు. ఆపై 151గెలిచిన జగన్మోహన్‌రెడ్డి పాలనలో అరాచకాలు, అక్రమాలు, భూకబ్జాలను పాల్పడ్డారని, అధికారుల అడ్డుపెట్టుకొని భూకబ్జాలకు పాల్పడ్డారన్నారు. ఐదేళ్ల పాలనతో ప్రజలు విసిగిపోయి మళ్లీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా గ్రహించారన్నారు.జగన్ చెప్పినట్లు అయితే 100సీట్లు వస్తాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన పీపీపీ విధానంతో 110 సీట్లు వస్తాయన్నారు. కేంద్రమంత్రి మంత్రి అమిత్‌షా వంద సైనిక స్కూల్స్‌ను పీపీపీ విధానం అమలు చేస్తామని ప్రకటించారని,కానీ జగన్మోహన్‌రెడ్డి విమర్శించరన్నారు.కోటి సంతకాలను గరవ్నర్ అందించారని, అలాగే కోటిఒకటి సంతకంగా తనపై విచారణ చేయాలని కోరితే గవర్నర్‌కోర్టులకు ఆదేశిస్తారన్నారు. దేశంలో న్యాయ వ్యవస్థ చాలా బలంగా ఉందని, న్యాయ వ్యవస్థ పట్ల నటించడం మానుకోవాలన్నారు.

## చిరుప్రాయం.. పెను కార్యక్రమం

### –సైనిక సంక్షేమానికి విరాళాలు సేకరించిన విద్యార్థులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** కుటుంబాలను వదిలి కృష్ణ పరిస్థితులు ఉన్న దేశ సరిహద్దులలో దేశ రక్షణ. సార్వభౌమత్వ పరిరక్షణ, శత్రువుల పోరపాటు అడ్డుకుం టూ తమ ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహించిన సైని కులు, మాజీ సైనికులు వారి కుటుంబాల సహాయార్థం మేము సైతం ఉడతభక్తిగా సేవలందిస్తామంటూ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన చిన్నారి విద్యార్థులు మండల విద్యాశాఖ అధికా రులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. చిన్నారులు జాతీయ జెండా, హుండీలు చేతబట్టి ప్రతి దుకా ణానికి, ఇంటింటికి వెళ్లి, సైనిక కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడా నికి విరాళాలు సేకరించడం పట్ల పలువురు అభి నందించి తమ వంతు సాయం చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి బారి నుండి యువతను కాపాడుదాం



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** బావి భారత పౌరులైన విద్యార్థులను, యువకులను గంజాయి మహమ్మారి నుండి కాపాడి దేశ భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని జిల్లా ఎస్పి సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్ గంజాయి మహమ్మారిని తరిమికొడదాం అనే కరపత్రాన్ని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ తో కలిసి ఆవిష్కరించారు. ఒకప్పుడు కొన్ని వయసుల వారికి, కొన్ని వ్యవస్థలకే పరిమితమైన మత్తు పదార్థాలు నేడు యువతను, విద్యార్థులను సైతం బానిసలు చేస్తున్నదన్నారు. అభం – శుభం తెలియని చిన్న పిల్లలు సైతం గంజాయికి బానిసై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఇప్పటికే జిల్లాలో పాఠశాలలు, కళాశాలలో గంజాయి పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా గంజాయి అమ్మకాలు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1972 లేదా 112 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## వైసీపీ కార్యకర్త దాడిలో గర్భవతికి తీవ్ర గాయాలు



**తనకల్లు, మేజర్ న్యూస్:** తనకల్లు మండలం లోని ముత్యాలవారిపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వేడుకల్లో భాగంగా వైసీపీ కార్యకర్తలు టపాసులు కాలుస్తుండగా, గర్భవతినైన మహిళ సంధ్యారాణి ఇది ప్రమాదకరమని, పక్కకు వెళ్లి టపాసులు కాల్చుకోవాలని సూచించింది. తాను గర్భవతినని చెప్పినా పట్టించుకోని వైసీపీ కార్యకర్త అజయ్ ఆమెపై దాడికి పాల్పడ్డాడు. మహిళ గొంతు పట్టుకొని కడుపుపై తన్నడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే ఆమెను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కదిరి ఆసుపత్రికి చేరుకొని బాధితురాలిని పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు.



## "సూర్య" క్యాలెండర్ ఆవిష్కరణ

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం యందు సోమవారం నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీడీవో అశోక్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎపివో మంజునాథ్, ఏవో అశోక్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో మసీఉల్లా, కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, స్వామి రిపోర్టర్ విజయరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## "నేటి దినపత్రిక సూర్య" క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై గోపాలకృష్ణ

**అమడగూరు, మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై గోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఎస్సై గోపాలకృష్ణ మాట్లాడుతూ సూర్య దినపత్రిక దాదాపు 19 సంవత్సరాల నుంచి ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉందన్నారు. సూర్య దినపత్రికలో ఖచ్చితమైన సమాచారాన్ని చేరవేస్తుందని, ప్రజలు ప్రభుత్వాలు పెద్ద నమ్మకంతో సూర్య నేటి దిన పత్రిక ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలకృష్ణ, జమేదార్ సుధాకర, కానిస్టేబుల్ రమేష్, గంగాధర, భార్గవ, సురేంద్ర, రమణ, మస్తాన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, నాయ కులు గంగులప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తక్షణం చేపట్టాల్సిన పనులను గుర్తించండి

**3మండలాల ఎంపీడీవోలకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**
**15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై సమీక్ష**
**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత**
**8మందికి రూ.14.20 లక్షల చెక్కులు అందజేత**



చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్ గ్రామాలలో గ్రామాలలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు, అలాగే తక్షణం చేపట్టాల్సిన పనులను గుర్తించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ విశ్రాంతి భవనంలో చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి, ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం గురించి చర్చించారు. గ్రామాల్లో దీర్ఘకాలికంగా సమస్యలు ఏమున్నాయని ఆరా తీశారు. ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు కొన్ని ప్రత్యేక సూచనలు చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఏ విధంగా వినియోగించాలన్న అంశం గురించి సుదీర్ఘంగా చర్చించారు. గ్రామాల్లో ఎక్కడ సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పలువురికి ఎమ్మెల్యే సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన 08మంది లబ్ధిదారులకు, 14లక్షల 20వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల, గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే ఆరోగ్యం విషయంలో సాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికే గతంలో ఎప్పుడూ లేనివిధంగా రాప్తాడు నియోజకవర్గంలో చాలామంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసినట్లు తెలిపారు.

# రూప రాజా పిసిఎంఆర్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



ధర్మవరం రూరల్ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ మండల పరిధిలోని నాగులూరు వద్ద ఉన్న రూపా రాజా పీసీ ఎంఆర్ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ నమూనాలు ప్రదర్శించారు. ఆ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకడిగా ప్రసిద్ధిగాంచిన శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రములో చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును డిసెంబర్ 22 జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది. ఉద్దండులే పరిష్కరించలేని గణిత సమస్యలను తన అపారమేధా సంపత్తితో చిటికలో పరిష్కరించి మన భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పి ప్రశంసలందుకున్న గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులైన మీరు గణితం పట్ల ఉన్న భయాలన్నిటిని పక్కనపెట్టి గణితం నేర్చుకోవాలి. గణిత శాస్త్రం యొక్క జ్ఞానం లేకుండా ఈ ప్రపంచంలో ఏదీ సృష్టించబడదు. గణితం మొదడుకు పదును పెట్టేది. లెక్కలు నేర్చుకోవడానికి ఉన్న ఏకైక మార్గం లెక్కలు చేయడమే. కాబట్టి మంచి క్రమశిక్షణతో చదువుకొని గణితములో పట్టు సాధించాలన్నారు. అప్పుడే మీకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ డ్రైవర్ దారుణ హత్య

**భార్యతో చనువుగా ఉంటున్నాడని...**
**ఇంటిలో నిద్రిస్తుండగా వేట కొడవలితో నరికి హత్య**
**పట్టుకొని పోలీసులకు అప్పగించిన ప్రజలు**





చంద్రశేఖర్ (ఫైల్ ఫొటో)

గోరంట్ల, మేజర్ న్యూస్ : భార్యతో చనువుగా ఉంటూ, భార్య పుట్టింటికి వెళ్లడానికి కారణమని అనుమానంతో ఇంటి ముందు కాపురం ఉంటున్న గ్రామపంచాయతీ డ్రైవర్ ను విచక్షణ రహితంగా వేట కొడవలితో నరికి చంపిన సంఘటన గోరంట్ల పట్టణంలో సంచలనం రేపింది. సిఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు గోరంట్ల పట్టణంలోని రాజీవ్ కాలనీలో గత మూడు సంవత్సరాలుగా కరావులపల్లి గ్రామానికి చెందిన చాకలి నాగరాజు కాపురం ఉంటున్నాడు. అయితే చాకలి నాగరాజుకు ఇద్దరు కుమార్తెలుండగా ఇరువురికి వివాహం చేయడంతో భార్య అతను ఉంటున్నారు. మద్యానికి బానిసైన నాగరాజు భార్యని వేధిస్తుండడంతో ఆమె గత ఏడు నెలల క్రితం పుట్టింటికి వెళ్ళిపోయింది. అయితే తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకుని చనువుగా ఉంటూ పుట్టింటికి పంపించాడని ఎదురు ఇంటిలో కాపురం ఉంటున్న గ్రామపంచాయతీ కార్యాలయంలో డ్రైవర్ గా పనిచేస్తున్న బోయ చంద్రశేఖర్ ( 41) పై అనుమానం పెట్టుకున్నాడు. సోమవారం మధ్యాహ్నం చంద్రశేఖర్ విధులు ముగించుకుని ఇంటికి వచ్చి ఇంటిలో ఒక్కడే మంచంపై నిద్రిస్తుండగా అతను చూసు కొని వేట కొడవలిని తీసుకెళ్లి దేవాలయంలో అమ్మ వారి ఎదుట బొట్టు పెట్టుకుని చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి నిద్రిస్తుండగా చూసి దారుణంగా నరికి చంపాడు. హత్య చేసిన కొడవలిని తన టవాలుతో చుట్టుకొని నేరుగా బస్టాండ్ వద్దకు చేరుకున్నాడు. అంతలోనే చుట్టుప్రక్కల వారు అను మానం వచ్చి చూడడంతో హత్య చేసినట్లు చూసి వెంటనే అతనిని పట్టుకొని పోలీ సులకు సమాచారం అందించి అప్పగించినట్లు తెలిపారు. వెంటనే సిఐ బోయ శేఖర్ సంఘటన స్థలానికి వెళ్లి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు. మృతునికి భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. వెంటనే పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనతో రాజీవ్ కాలనీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిడిమామిడి, సర్పంచ్ సరోజ నాగే నాయక్, జనసేన సంతోష్ కుమార్, ఉమర్ ఖాన్, సద్దాం తదితరులు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించండి

**- సిడాప్ చైర్మన్ దీపక్ రెడ్డిని కోరిన ఏపీ పద్మశాలి పద్మశాలి, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉపాధి కల్పన, వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డి ని విజయవాడ కేంద్రంలో వారి కార్యాలయంలో సోమవారం కలిసిన ఏపీ పద్మశాలి సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జానపాటి సత్యనారాయణలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాలను అనుసరిస్తూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య కు పరిష్కారం చూపుటకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం చర్యలు వేగవంతం చేయాలని కోరారు.

# ధర్మవరం గ్రామీణ ఎస్సై బాధ్యతల స్వీకరణ



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ధర్మవరం రూరల్ ప్రాంతానికి ఎస్సైగా సోమవారం నూతన బాధ్యతలు జే. రాజశేఖర్ చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాసులు వీఆర్ కు పంపారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై శిక్షణలో భాగంగా కొత్తచెరువు, సోమందపల్లి ప్రాంతాలలో పనిచేసిన అనంతరం మొట్టమొదటగా ధర్మవరం రూరల్ ఎస్సైగా పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి వహించి, శాంతి భద్రతలకు ప్రధాన పాత్ర పోషిస్తామని, అసాంఘిక, ఫ్యాక్ష నిజంపై ఉక్కు పాదం మోపుతామని, గ్రామాలు శాంతికి నిలయాలుగా మార్చుతామని, నిష్పక్షపాతంగా గ్రామాల అభివృద్ధితోపాటు శాంతిభద్రతలను కాపాడుతామని తెలియజేశారు.

# రామగిరి నూతన ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న ప్రదీప్ రాజ్



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రదీప్ రాజ్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను , మడకశిర శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ను వెంకటాపురం ఆమె నివాసంలో గౌరవపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎస్సై కు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు.

# శ్రీ రాఘవేంద్ర పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్లో భారతీయ గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ 138వ జయంతిని పురస్కరించుకొని "జాతీయ గణిత దినోత్స వాన్ని" ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు గణిత సూత్రాలు, ఆకృతులు మరియు రామానుజన్ సంఖ్యల ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ రకాల మోడల్స్ ను ప్రదర్శించారు. గణితంపై విద్యార్థులకు ఆసక్తిని పెంచేందుకు క్విజ్, వ్యాసరచన మరియు లెక్కల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు.రామానుజన్ జీవిత విశేషాలను, గణిత శాస్త్రానికి ఆయన చేసిన అద్భుతమైన సేవలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. రామానుజన్ గారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు గణితం పట్ల భయాన్ని వీడి, పట్టుదలతో కృషి చేయాలి" అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



శెట్టూరు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా గణిత దినోత్సవం జరుపు కున్నారు. కార్యక్రమంలో మొదటగా శ్రీనివాస్ రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వెంకటాపురానికి జిల్లా టీడీపి నూతన అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు

**పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి**
**పరిటాల ఘాట్ ను సందర్శించిన ఎం.ఎస్.రాజు**
**నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన సునీత**



రామగిరి మేజర్ న్యూస్శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియమితులైన మడకశిర శాసనసభ్యుడు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు ఎం.ఎస్. రాజు రామగిరి మండలం వెంకటాపురంకి వెళ్లారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో ఎం.ఎస్.రాజు మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. నూతన అధ్యక్షుడికి పరిటాల సునీత శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి కట్టుగా పని చేసి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం స్థానాల్లో గెలిచేలా కృషి చేద్దామన్నారు. అనంతరం ఎం.ఎస్.రాజు పరిటాల ఘాట్ ను సందర్శించారు. అక్కడ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అగలి పోలీస్ స్టేషన్ లో శిక్షణ పొందిన అనంతరం రామగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న ప్రదీప్ రాజు గారు గౌరవపూర్వకంగా ఎమ్మెల్యేలను కలవడం జరిగింది..

## పరిపాలన, ప్రజా సౌలభ్యం మేరకు
# పంచాయతీల ఏర్పాటు చేపట్టాలి
### కూటమి నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన పంచాయతీల పున ర్విభజన ప్రజాభిప్రా యం, పాలనా, ప్రజా సౌలభ్యం మేరకు పంచాయతీల విభజన చేపట్టాలని సోమవారం కూటమి నాయకులు గ్రీవెన్స్ లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, మారుమూల గ్రామా లకు సైతం సకాలంలో ప్రభుత్వ పథకాలు, సేవలు, అందాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పంచాయ తీల పునర్విభజన చేపట్టిందని ప్రభుత్వ, ప్రజల ఆశయాల సాధన కోసం, ప్రజాభి ప్రాయం మేరకు పంచాయతీల ఏర్పాటు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. దశాబ్దాల క్రితం నాటి పంచాయతీలు జనాభా, నైసర్గిక పరిస్థితులు ఆధారంగా ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ప్రస్తుతం ప్రజా అవసరాలు పెరగడం, సమాన అభివృద్ధి కోరడం, ప్రభుత్వ సేవలు సమాంతరంగా అందాలన్న ప్రజల ఆశయాల నెరవేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఏర్పాటు చేసిన పంచాయతీల పరిధిలో గల గ్రామాలు పంచాయతీ కేంద్రానికి దూరంగా ఉండడం. అధిక పల్లెలు, జనాభా కలిగి ఉండడం, కొన్ని పంచాయితీలకు తక్కువ గ్రామాలు, తక్కువ జనాభా ఉన్నందున పంచాయ తీల అభివృద్ధి సమాంతరంగా ఉండడం లేదన్నారు. పంచాయతీ కేంద్రానికి దూరంగా గల గ్రామా లు ప్రభుత్వ సేవలు పొందడానికి అగచా ట్లు పడాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. వీటిని సరిదిద్దెల అధిక గ్రామాలు గల పంచా యతీలను విడదీసి నూతన పంచాయ తీలు ఏర్పాటు చేయాలని, దూరంగా ఉన్న గ్రామాలను సమీప పంచాయతీలో



విలీనం చేయాలని వారు కోరారు. తద్వా రా పాలన వికేంద్రీ కరణ సత్వర ప్రభుత్వ సేవలు అభివృద్ధి లభిస్తుందన్నారు. ప్రస్తుతం కొండగట్టుపల్లి పంచాయతీలో పది గ్రామాలు ఉన్నాయని వాటిలో పైపేడు పాయకట్టు పల్లి, పెద్దన్నవారి పల్లి గ్రామాలు పంచాయతీ కేంద్రానికి సుమారు 15 కిలోమీటర్ల దూరం లో ఉన్నందున ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని వాటిని మూడు కిలోమీటర్ల దూరంలో ఒకే ఒక గ్రామం కలిగిన తప్పెట వారి పల్లి పంచాయతీల్లో విలీనం చేయాలని వారు ఈ సందర్భంగా వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శకుంతల, డిప్యూటీ ఎంపీడీవో మంజులదేవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రజల అభిప్రాయాలు సూచనలు, గ్రామసభల ద్వారా సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రమేష్ బాబు, మండల కన్వీనర్ ప్రభాకర్, సీనియర్ నాయకులు చిన్నగాని నరసింహ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు సోమల ప్రకాష్, రామకృష్ణ, మోహన్, చిన్న శ్రీనివాసులు, రమేష్, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి
### టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల మంజునాథ్ రెడ్డి

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సహకారంతో ఈ నెల 23 వ తేదీన కొత్త చెరువులోని శివ సాయి డిగ్రీ కళాశాల లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ నిరుద్యోగులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల మంజునాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నియోజక ర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు 20 కి పైగా కంపెనీలతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. దాదాపు 1200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చొరవ చూపుతున్నారన్నారు. అర్హులైన వారు జాబ్ మేళా కార్యక్రమం పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు కోసం ఈ నెంబర్లను 7981541994, 9182288465 సంప్రదించవచ్చు అన్నారు.

## కొండ్రవారిపల్లిలో గ్రామసభ
### – చిన్న పంచాయతీలతోనే ఆర్థిక అభివృద్ధి

నల్లమాడ, మేజర్ న్యూస్ : పంచాయతీల పునర్విభజన లోభాగంగా నల్లమాడ పంచాయతీలోని కొన్ని గ్రామాలను కలుపుతూ ప్రత్యేక




పంచాయతీలు చేయుటకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం నల్లమాడ పంచాయతీలోని కొండ్రవారిపల్లెలో గ్రామసభ నిర్వహించారు. ప్రత్యేక పంచాయ తీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా గ్రామాల అభివృద్ధికి దోహద పడే అవకాశం ఉంటుందని అందు కోసమే ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో అందులో భాగంగానేపంచాయతీ కార్యదర్శి దాదాసాహెబ్, ఏపీవో రఘునాథరెడ్డి, గ్రామసభ నిర్వహించి పంచాయతీ విభజన పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, శివారెడ్డి, నరసప్ప నరసింహులు, బి. మోహన్ నాయుడు, కే నరసింహులు, మల్లికార్జున రెడ్డి, ఎం. నరసింహులు, లక్ష్మీ నారాయణ, ఎల్ తిరుపాలు, సూర్య నారాయణ, వినోద్ కుమార్ , జయరాములు శ్రీనివాసులు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలల బీమా కింద చెక్కులను పంపిణీ చేసిన
# జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్.. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం సమగ్ర శిక్ష అభియాన్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ షాక్ తో చనిపోయిన ఇద్దరు బాలల తల్లిదండ్రులకు బాలల బీమా ఇన్సూరెన్స్ కింద



చెక్కులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పంపిణీ చేశారు. గుమ్మఘట్ట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన 10వ తరగతి చదివే కార్తీక్ కు, కళ్యాణదుర్గం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన 1వ తరగతి చదివే అభినయశ్రీ కొద్దిరోజుల కిందట విద్యుత్ షాక్ తో చనిపోవడం జరగగా, వారి తల్లిదండ్రులకు బాలలకు బీమా కింద ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున చెక్కులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఎస్ఎస్ఏ సీఎంఓ చంద్రశేఖర్, సూపరింటెండెంట్ పెద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ ఉమి సల్మా, తదితరులు పాల్గొన్నారు.

## "నేటి దినపత్రిక సూర్య" క్యాలెండర్‌ను
## ఆవిష్కరించిన సిఐశ్రీ హర్ష

కనగానపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సూర్య నేటి దినపత్రిక నూతన క్యాలెండర్ ను సోమవారం సిఐ శ్రీహర్ష ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య అంచలంచలుగా అభివృద్ధి



చెందుతూ మీడియా రంగంలో కొత్త ఒరవడిని సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

### ఉపాధి హామీ చట్టానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం సిగ్గుచేటు

శెట్టూరు మేజర్ న్యూస్ :- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వికసిత్ భారత్ ఫర్ గ్యారెంటీ రోజ్ గార్ మిషన్ అజీవిక గ్రామీణ్ అనే కొత్త బిల్లును తీసుకువచ్చి, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటని, ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ హెచ్చరించారు.

## ఘనంగా బ్లూ మూన్ స్కూల్‌లో
# నేషనల్ మాథమెటిక్స్ డే వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని యర్రదొడ్డి గంగమ్మ మోరి వద్దనున్న బ్లూ మూన్ స్కూల్‌లో నేషనల్ మాథమెటిక్స్ డే కార్యక్రమాన్ని సోమవారం శాస్త్రీయ దృక్పథంతో, విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించే విధంగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన గణిత సంబంధిత పరికరాలు, నమూనాలు, చార్టులు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. గణితం కేవలం పాఠ్యాంశం మాత్రమే కాకుండా దైనందిన జీవితంలో ఎంత ఉపయోగకరమో ఈ ప్రదర్శనలు స్పష్టంగా తెలియజేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్ మాట్లాడుతూ నేషనల్ మాథమెటిక్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. భారత గణిత శాస్త్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహానుభావుడు శ్రీనివాస రామానుజన్ సేవలను స్మరించుకుంటూ, గణితం ద్వారా తర్కశక్తి, విశ్లేషణా సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం పెరుగుతాయని విద్యార్థులకు వివరించారు. గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు లభిస్తాయని ప్రోత్సాహకరంగా తెలిపారు. చివరగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి మంచి శివశంకర్ బహుమతులు అందజేసి ప్రోత్సహించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, మాధవరెడ్డి , గణిత అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, విజ్ఞానశక్తిని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైనికుల సంక్షేమానికి మెప్మా నుంచి రూ.4 లక్షల విరాళం

పుట్టపర్తి. మేజర్ న్యూస్: – దేశ రక్షణలో ప్రాణాలొడ్డి సేవలందిస్తున్న సైనికుల సంక్షేమానికి శ్రీ సత్యసాయి జిల్లా మెప్మా శాఖ ద్వారా స్వయం సహాయక సంఘాలు ముందుకు వచ్చి దాదాపు నాలుగు లక్షల విరాళాన్ని అందజేశాయని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు.సోమవారం మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి, అర్బన్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, జిల్లా సమాఖ్య సెక్రటరీ పద్మావతి, మెప్మా సీఎంఎం కలిసి సైనికుల సంక్షేమ నిధికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్కు అందజేశారు.దేశ రక్షణలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందిస్తున్న సైనికుల కోసం స్వయం సహాయక సంఘాలు ముందుకు వచ్చి విరాళం అందజేయడం అత్యంత అభినందనీయమన్నారు. మెప్మా శాఖతో



పాటు స్వయం సహాయక సంఘాలు చూపిన ఈ సామాజిక బాధ్యత ఇతర ప్రభుత్వ శాఖలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. మెప్మా శాఖ ద్వారా అందిన విరాళాన్ని సైనిక సంక్షేమ నిధికి పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సైనికుల సంక్షేమ నిధికి విరాళాలు అందజేయడంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజలు విరివిగా ముందుకు రావాలని, తద్వారా సత్యసాయి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు.

## ఆకట్టుకున్న గణిత నమూనాలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ విజ్ఞాన్ పాఠశాల నందు సోమవారం గణితదినోత్సవ సందర్భంగా విద్యార్థులతో పలు



కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విద్యార్థినీ,విద్యార్థులకు నిత్యజీవితంలో గణితం చాలా అవసరమని తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలు గణితముతోనే సాధ్యమని మండల విద్యాశాఖ అధికారులు, సురేష్ బాబు, వెంకటర మణలు తెలిపారు. గణిత దినోత్సవ సందర్భంగా విద్యార్థు లు ఏర్పాటుచేసిన పలు రకాల నమూ నాలు ఆకర్షించాయి. గణితంలో ప్రావీణ్యం సాధించిన విద్యార్ధ లకు కరస్పాండెంట్, మస్తాన్ అభినందించా రు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, లవీనా, ఉపాధ్యాయులు చంద్రమోహన్, నాగభూషణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఫ్యాషన్ టూర్..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ తో సహకారం పై ఆనందంగా ఉందని ఎఫ్ డి సి ఐ చైర్మన్ సునీల్ అన్నారు. ఈ సహకారం ద్వారా ఫ్యాషన్ యొక్క రెండు



శక్తివంతమైన దిగ్గజాలను ఏకం చేసి దాని భవిష్యత్తును రూపొందిస్తుందని, ఈ ఎడిషన్ సృజనాత్మకత సంస్కృతులను సంబరం చేసిందన్నారు. భారతదేశపు ఫ్యాషన్ లో రాబోయే ట్రెండ్ కోసం మార్గం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని కొనియాడారు. ప్రధాన ఆకర్షణగా ఇషాన్ కట్టర్ నిలిచారు. డిజైనర్ అనామిక ఖన్నా బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ తో కలిసి ఆధునిక ప్రపంచం కోసం పనిచేయడం ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు.

## విధి నిర్వహణలో

# వెనకడుగు లేదు!!

**కత్తి దాడిని ఎదుర్కొని కాల్పులు జరిపిన సీఐ శ్రీకాంత్!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అనంతపురం నగరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి ఉత్కంఠభరిత ఘటన చోటుచేసుకుంది.

చర్చి సమీపంలో నలుగురు స్నేహితులు మద్యం మత్తులో పరస్పరం గొడవకు దిగారు. మద్యం కొనిచ్చలేదన్న చిన్న కారణమే తీవ్ర స్థాయిలో ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో ఒక వ్యక్తి తన స్నేహితుడిని కత్తితో పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. గాయపడిన యువకుడిని వెంటనే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనను సవాల్‌గా తీసుకున్న రెండవ పట్టణ పోలీసులు సీఐ శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి విచారణ ప్రారంభించారు. నిందితుడు టీవీ టవర్ సమీపంలో ఉన్నాడన్న సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులపై నిందితుడు మద్యం మత్తుతో పాటు గంజాయి మత్తులో ఉండి తీవ్రంగా ప్రతిఘటించాడు.తన స్నేహితుడిని పొడిచిన అదే కత్తితో పోలీసులు విచారణకు రాగానే మరో వ్యక్తిపై దాడి చేశాడు.

అక్కడి నుంచి చెరుకు తోటలోకి పారిపోయిన నిందితుడిని బయటకు రావాలని సీఐ శ్రీకాంత్ పలుమార్లు హెచ్చరించినా వినకపోగా, అకస్మాత్తుగా సీఐపై కత్తితో దాడి చేసి ఎడమ చేతికి తీవ్ర గాయం చేశాడు. పరిస్థితి అదుపు తప్పడంతో ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని సీఐ శ్రీకాంత్ రెండు రౌండ్లు కాల్పులు జరిపారు.ఒక బుల్లెట్ నిందితుడి మోకాలిలోకి దూసుకెళ్లడంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలాడు.అలర్ట్ అయిన సమీప సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన సీఐ శ్రీకాంత్‌కు వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఐ శ్రీకాంత్ యాదవ్,"విధి నిర్వహణలో





భాగంగా నిందితుడిని అరెస్ట్ చేసేందుకు వెళ్లాం. అతడు మాపై కత్తితో దాడి చేయ డంతో తప్పనిసరి పరిస్థితుల్లో కాల్పులు జరపాల్సి వచ్చింది. గతంలో కూడా అతనిపై రెండు కేసులు ఉన్నాయి" అని తెలిపారు.గాయపడిన సీఐని రాజకీయ నాయకులు, జిల్లా అధికారులు పరామర్శించి ధైర్యం చెప్పారు. జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేకంగా సీఐ శ్రీకాంత్‌ను అభినందిస్తూ, విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలను ప్రశంసించారు.సీఐ శ్రీకాంత్ యాదవ్ అనంతపురం నగరంలో గతంలోనూ కఠిన నిర్ణయాలతో గుర్తింపు పొందారు. వన్ టౌన్ పరిధిలో అధిక వడ్డీల గ్యాంగ్‌పై ఉక్కుపాదం మోపి బాధితులకు న్యాయం చేశారు. అలాగే ఆసుపత్రిపై దాడి చేసిన ఘటనలో ఎంతటి ఒత్తిడులు వచ్చినా వెనకడుగు వేయకుండా నిందితులందరిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.విధి నిర్వహణే పరమావధిగా, చట్టమే ఆయుధంగా పనిచేస్తున్న సీఐ శ్రీకాంత్ యాదవ్‌ఈ రోజు అనంతపురం పోలీసు విభాగానికి గర్వకారణంగా నిలుస్తూప్రజలకు రక్షకుడిగా, నేరస్తులకు భయంగా మారారు.

జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పెన్నహోబిలం హుండీల ఆదాయం రూ.23లక్షల 81వేలు

**ఇంచార్జ్ దేవాలయ కార్యనిర్వహణ అధికారి సిఎన్ తిరుమలరెడ్డి**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ హుండీలను సోమవారం లెక్కించినట్లు ఇంచార్జ్ దేవాలయ కార్యనిర్వాణాధికారి సీ. ఎన్ తిరుమలరెడ్డి తెలిపారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించగా ఆలయానికి రూ 23,81,920లక్షల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.107 రోజులపాటు ( 06.09.2025 నుంచి 22.12.2025 ) భక్తులు హుండీల్లో వేసిన కానుకలను లెక్కించగా ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. అన్నదానం ఉండి ద్వారా 216 రోజులకు రూ.9003లు ఆదాయం వచ్చిందని, శాశ్వత హుండీల ద్వారా 9 గ్రా 500 మి. లీ గ్రాముల బంగారం, 256 గ్రా 500 మి. లీ గ్రాముల వెండి భక్తులు కానుకల రూపంలో సమర్పించినట్లు తెలిపారు. ఇన్స్పెక్టర్ ఎం. వన్నూరు స్వామి, అప్రైజర్ కెనరా బ్యాంక్ పర్యవేక్షణలో హుండీల ఆదాయాన్ని లెక్కించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు విజయభాస్కర్, రేగాటి నాగరాజు, దేవాలయ, కెనరా



బ్యాంక్ సిబ్బంది, గుంతకల్లు హనుమాన్ సేవా సమితి, అనంతపురం బాలాజీ సేవా సమితి, ఉరవకొండ పోలీసులు పాల్గొన్నారు.

## పట్టు పరిశ్రమ అభివృద్ధికి సమన్వయ చర్యలు



పుట్టపర్తి. మేజర్ న్యూస్:- పట్టు రైతులు, రీలర్ల ఆదాయం పెంపే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని,జిల్లాలో పట్టు పరిశ్రమను మరింత అభివృద్ధి చేసి పట్టు రైతులు, రీలర్ల ఆర్థిక స్థితి మెరుగుపడేలా పటిష్ట చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు.

పట్టు రైతులు (సెరికల్చర్ రైతులు), రీలర్లు మరియు అధికారులతో సోమవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పట్టు సాగు విస్తీర్ణం, పట్టు గూళ్ల ఉత్పత్తి, రీలింగ్ ప్రక్రియ, మార్కెటింగ్ పరిస్థితులు, ధరల హెచ్చుతగ్గులు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పట్టు రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. షెడ్డుల యూనిట్ ధరను రూ.10 లక్షలకు పెంచాలని, ఉపాధి హామీ పథకం ద్వారా షెడ్డులకు సబ్సిడీ కల్పించాలని, యాంత్రీకరణ పథకం ద్వారా మినీ ట్రాక్టర్లు, టిల్లర్లు, బ్రష్ కట్టర్లు మంజూరు చేయాలని, షెడ్డులకు సింగిల్ ఫేజ్ కరెంటు, సోలార్ హీటర్లు అందించాలని, పెండింగ్‌లో ఉన్న పట్టు గూళ్ల ఇన్సెంటివ్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. రీలర్లు మాట్లాడుతూ రీలింగ్ యూనిట్లను కేటగిరీ-4లోనే కొనసాగించి విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రీలింగ్ యంత్రాలకు సంబంధించి జీఎస్టీ మాఫీ కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న సిల్క్ ఇన్సెంటివ్‌లను వెంటనే మంజూరు చేయాలని, ధర్మవరం, హిందూపురం, కదిరిలో రీలర్లకు ప్లాట్లు కేటాయించాలని, వర్కింగ్ క్యాపిటల్ కోసం బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పట్టు పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన రంగమని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన పట్టు ఉత్పత్తి సాధించే దిశగా శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు, రీలర్లకు ప్రభుత్వం ద్వారా అందే పథకాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

# అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్..

**ముగ్గురు పరార్**

**బంగారు 34 గ్రాములు, వెండి 15 తులాలు, నగుదు రూ.1.40లక్షలు స్వాధీనం**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అంతర్రాష్ట్ర ముఠాను బెలుగుప్ప ఎస్ఐ శివ, ట్రైనింగ్ ఎస్సై మహేష్, ఏఎస్ఐ రాందాస్ పోలీసులతో కలిసి గుండ్లపల్లి క్రాస్ నందు ఇద్దరిని సోమవారం అరెస్ట్ చేయడం జరిగిందనీ, మరో ముగ్గురు పరార్ లో ఉన్నట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు దావణగేరి జిల్లా జగులురు తాలూకా చిక్కేహల్లి గ్రామానికి చెందిన శివప్ప అలియాస్ మజ్జిగ శివన్న, కుంటున్న అలియాస్ అంజన్న వీరిని అరెస్ట్ చేయడం జరిగింది. పరారీలో వంశీ, చిదియా, అర్జున్ అలియాస్ గోపాల్ పరారీలో ఉన్నారని, వీరు ఒక ముఠాగా ఏర్పడి గ్రామ శివారులో గుడిసెలు వేసుకుని పగటిపూట గ్రామాల్లో యాచక వృత్తి చేస్తూ తాళం వేసి ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో ఊర్లోకి వచ్చి, తాళాలు వేసిన



ఇండ్లలో చోరీకి పాల్పడుతున్నతున్నారని, వీరు బెలుగుప్ప మండల నరసాపురం, యలగల వంక తండా, రామ సాగరం గ్రామాలలో చోరీకి పాల్పడ్డారని, వీటితోపాటు కళ్యాణ దుర్గం ప్రాంతంలో కూడా చోరీలు చేశారని తెలిపారు, వీరిలో ముగ్గురు పరారీలో ( వంశీ, చిదియా, అర్జున్ అలియాస్ గోపాల్) వీరిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. వీరు వద్ద నుంచి బంగారం 34 గ్రాములు, వెండి 15 తులాలు, లక్ష నలభై వేల రూపాయలను స్వాధీనం పరచుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మహమ్మద్, శివ, ముక్కన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో రెండో రోజు కార్యక్రమం తనిఖీ - డిఎంహెచ్ఓ

అనంతపురం, మేజర్ న్యూస్, పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వేయించుకొని ఐదు సంవత్సరంలోపు పిల్లల కోసం రెండు రోజులపాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గృహ సందర్శనలు చేసి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతున్నది ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి పలుచోట్ల తనిఖీలు నిర్వహించి పోలియో చుక్కల కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా అనంతపురం రూరల్ పాము రాయి బేడ బుడగ జంగాల కాలనీ నీ, అలాగే కురుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కురుగుంట కాలనీలో గృహ సందర్శన కార్యక్రమాన్ని, ఆత్మకూరు కమ్యూనిటీ సెంటర్ పరిధిలోని ఎస్సీ కాలనీలో జరుగుతున్న పల్స్ పోలియో గృహ సందర్శనాల కార్యక్రమాన్ని సందర్శించి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ విధానాన్ని తెలుసుకొని వైద్య సిబ్బందికి పలు సూచనలు ఆదేశాలు అందించడం జరిగింది,ముఖ్యంగా ఈ రెండు రోజులు గృహ సందర్శన కార్యక్రమంలో పల్స్ పోలియో చుక్కల కేంద్రంలో వేయించుకొని చిన్న పిల్లలు గుర్తించి ఏ ఒక్కరూ మిగిలిపోకుండా ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ నూటికి నూరు శాతం పల్స్ పోలియో చుక్కలు అందించాలని ఆదేశించారు. అలాగే ఏపీ పల్స్ పోలియో యాప్ నందు పోలియో చుక్కలు అందించిన వివరాలు అన్నింటిని ఎప్పటికప్పుడు పొందు పరచాలని ఆదేశించారు సందర్శించి న ప్రాంతాల్లో చిన్నపిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి పోలియో చుక్కలు వేయించుకున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ తో పాటు మాస్ మీడియా అధికారులు త్యాగరాజు గంగాధర్ ఆయా ప్రాంతాల వైద్య అధికారులు పాల్గొన్నారు.



# సిఆర్ఎం టీచర్లు సమస్యలపై రాజీలేని పోరు

**విజయవాడలో రాష్ట్రస్థాయి ఆత్మగౌరవ దీక్ష లో పాల్గొన్న బత్తలపల్లి టీచర్లు**



బత్తలపల్లి మేజర్ న్యూస్: విద్యా శాఖ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ల సమస్యలమీద రాజీలేని పోరాటం చేస్తున్నట్లు ఏపీ సి ఆర్ ఎం టీచర్లు యునైటెడ్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు జి.వెంకటరమణ తెలిపారు. సమస్యల మీద యునైటెడ్ ఫోరమ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం విజయవాడ ధర్నాచౌక్ నందు రాష్ట్ర స్థాయి ఆత్మ గౌరవ దీక్షలకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి పెద్ద ఎత్తున సి ఆర్ ఎం టీచర్లు హాజరయ్యరు.ముందుగా శోభన్ బాబు విగ్రహ సర్కిల్ నుండి ధర్నా చౌక్ దాకా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నుండి కాక రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున హాజరైన వారితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు జి వి రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయ అర్హతలు ఉన్న మా ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని, అమలు కాలేని పక్షంలో హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు.గత ఆరు సంవత్సరాలుగా ఏ మాత్రం జీతాల పెంపు లేదని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగాను,సమాన పనికి సమాన వేతనాన్ని అందించాలని కోరారు.అలాగే ప్రభుత్వం నూతనంగా అమలు చేయాలనుకున్న ఏ,బి క్లస్టర్ అమలు విధానం రద్దు చేయాలన్నారు.సరైన జాబ్ చార్ట్ అమలు చేయడతోపాటు పదవీ విరమణ వయస్సును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు.అకాల ,ప్రమాదాలతో మరణించిన వారికి రూ.15 లక్షల పరిహారాన్ని అందించాలని ,కుటుంబ సభ్యులలో కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. డియస్సి నియామకాల్లో వేయిటేజీ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ దీక్ష లకు రాష్ట్ర ఉపాధ్యా య సంఘాల నాయకులు సాయి శ్రీనివాసరావు, చిరంజీవి,యన్ జి ఓ సంఘము తదితర సంఘాలు హాజరై.మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంత పురం,శ్రీ సత్యసాయి జిల్లాల ఫోరం అధ్యక్షులు శంకర నారాయణ, బాబుజాన్,సీనియర్ నాయకులు ప్రభాకర్, రామాంజనేయరెడ్డి, బ్రహ్మయ్య,రమణ, మూర్తి,భాస్కర్, ఓబులరాయ,మనోహర్, మహేష్,రమేశ్, లక్ష్మీ,గాయాత్రి,సుకన్య, తిమ్మరాజమ్మ,రిజ్వాన లతోపాటు పలువురు హాజరయ్యారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పేరును కొనసాగించాలి

**-ఉపాధిహామీ పథకంలో మార్పులను వ్యతిరేకిస్తూ నిరసన.**
**-సిపిఐ ఎంఎల్, బహుజన సమాజ్ పార్టీ,**
**ఆర్.ఎస్.పి, పి ఎస్ యు విద్యార్థి సంఘం.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:ధర్మవరం పట్టణంలోని మహాత్మా గాంధీ సర్కిల్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గోళాలు తల మీద పెట్టుకొని వినూత్న నిరసన చేపట్టారు. అనంతరం సిపిఐ ఎంఎల్ పోలా లక్ష్మీనారాయణ బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ సాకే. వినయ్,ఆర్.ఎస్.పి దాసరి నరసింహులు పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ..... మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తూ యుపిఎ ప్రభుత్వం పై ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌలిక స్వభావం కేంద్ర ప్రభుత్వం మారుస్తున్నది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ర్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి “రాం...రాం“ పలకనున్నది. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుంది. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారు. ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేలకోట్లు అదనపు భారం పడనుంది. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో, ఆర్ ఎస్ పి కన్వీనర్ దాసరి నరసింహులు, హరి, బిఎస్పీ నాయకులు రాచర్ల నారాయణస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జీవనజ్యోతి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**- ఆర్డిఓ కి ఫిర్యాదు చేసిన ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధర్మవరం పట్టణంలోని జీవనజ్యోతి పాఠశాలలో ప్రతి తరగతిని ఏబిసిడిఈ లుగా అదనపు తరగతులు ఏర్పాటు చేసుకొని విద్యాబోధన సాగిస్తున్న ఆ పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య డిమాండ్ చేశారు. సోమవారం పి జి ఆర్ ఎస్ లో భాగంగా ధర్మవరం ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ బి రాష్ట్ర కార్యదర్శి పోతలయ్య మాట్లాడుతూధర్మవరం పట్టణంలోని జీవన్ జ్యోతి పాఠశాల వారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగాఅదనపు సెక్షన్లు నడుపుతున్నారన్నారు. . విద్యార్థులకు సరిపడి వాష్రూమ్ కూడా ఆ యొక్క పాఠశాలలో ఫస్ట్ ఫ్లోర్ లో ఒకటి లేవు అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం 30 మంది విద్యార్థులకు ఒక వాష్రూమ్ ఉపయోగం చెయ్యాలి కానీ జీవన జ్యోతి పాఠశాల వారు 2500-3000విద్యార్థులకి మొత్తం మీద 15-25 వాష్రూమ్ లు ఉపయోగం చేస్తున్నారన్నారు. అలా ఉపయోగించడం వలన విద్యార్థులు తీవ్ర అనారోగ్యం పాలు అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది అదేవిదంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల సమయపాలన పాటించకుండా ఉదయం 8 నుండి సాయంత్రం 6:30 7:00 వరకు తరగతులు నిర్వహిస్తున్నరు ఈ విధంగా తరగతులు నిర్వహించడం వలన విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై ఎటువంటి పరిస్థితి ఉన్నది ఈ మధ్యకాలంలో తరచుగా విద్యార్థులు మానసిక ఒత్తిడి గురై ఆత్మహత్య చేసుకునేటువంటి పరిస్థితి చూస్తూనే ఉన్నాం కావున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జీవనజ్యోతి పాఠశాలపై మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే శాఖా పరమైనటువంటి చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బి ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ విద్యార్థి సంఘం తరపున కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ బి జిల్లా నాయకులు జయవర్ధన్ అంజి మురళి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కిసాన్ మోర్చా నూతన కమిటీ ఎన్నిక... జిల్లా ఉపాధ్యక్షుడు బీజేపీ గాజుల శ్రీనాథ్



రామగిరి మేజర్ న్యూస్: సోమవారం అనంతపురం జిల్లా ఆఫీస్ నందు జిల్లా కిసాన్ మోర్చా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది .అందులో భాగంగా ముఖ్యఅతిథిగా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలోజిల్లా కిసాన్ మోర్చా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కిసాన్ మోర్చా నూతన కమిటీ అధ్యక్షులు దామోదర్, జిల్లా అధ్యక్షుడు కొండ రాజేష్ ,ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా రామగిరి మండలానికి చెందిన మాజీ మండలాధ్యక్షుడుబీజేపీ గాజుల శ్రీనాథ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగినది.

## జాతీయ వినియోగదారుల వారోత్సవాలు



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాలను నిర్వహించారు. ఆన్లైన్ లావాదేవీలు పై జగ్రత్త వహించాలని రాష్ట్ర వినియోగ, సామాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కిషోర్ చౌదరి తెలిపారు. డిసెంబర్ 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు “జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఈ సంవత్సరం తీమ్ “వినియోగదారుల డిజిటల్ న్యాయపరిపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం డిజిటల్ ఈ ఫైలింగ్ కు డిజిటల్ సౌలభ్యం” అన్న అంశం పై జరుగుతుందని, స్థానిక కంబదూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంచార్జ్ హెడ్ మిస్ట్రెస్ గాయత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హెడ్ మాస్టర్ అమర్ నాథ్ సహకారంతో ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రోజువారీ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986పై విశ్రుత మైన అవగాహన, మరల ఈ చట్టం సవరణ 2019ను కూడా ప్రచారం వినియోగదారుడు తీసుకొన్న వస్తువులు, నాణ్యతలోపం, ఎక్సపైరీ, మ్యాన్ఫాక్చర్ తేదీ, ఎమ్మార్పీ ధర, విటన్నిటి పై జాగ్రత్త లు, కొన్న వస్తువులకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో హైస్కూల్ ఉపాధ్యాయులు కాంత రాజు, జిలాన్, కళావతి, లావణ్య, వెంకటనారాయణ, శంకర్ నారాయణ, జిల్లా వినియోగదారుల సంఘ గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, తదితరులు పాల్గోన్నారు. ఈ వినియోగదారుల చట్టం ఓ వజ్రా యుదం అని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

## ఓబగానపల్లి నుండి జక్కిరెడ్డిపల్లి కొత్తపల్లి గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మార్వోకు వినతి పత్రం



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలోని ఓబగానపల్లి గ్రామం నుండి జెక్కిరెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల మీదుగా మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో , స్థానిక తహసీల్దార్ బాలకిషన్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ విషయమై గతంలో అనేక మార్లు రాత పూర్వ కంగా విన్నవించుకున్నపట్టికీ, ఇంతవరకు సమస్య పరిష్కారానికి నోచుకోలేదని వారు ఆ అధికారితో మొరపెట్టుకున్నారు. బస్సు సౌక ర్యం లేక విద్యార్థులు, దివ్యాంగులు, మహిళలు, వృద్ధులు, రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కనుక ప్రజావసరాల దృష్ట్యా సమస్య పరిష్కారం కోసం, సంబంధిత అధికారులకు సిఫారస్ చేసి న్యాయం చేయాలని ఆ గ్రామాల ప్రజలు కోరారు. అదే విధంగా గుంతలమయమైన రోడ్లకు మరమ్మత్తు పనులు చేసి, ప్రయాణానికి సుగమంగా ఉండుటకు తగు చర్యలు తీసుకోవాలని వారు విన్నవించుకున్న వినతిపత్రంలో కోరారు. ఓబగానపల్లి ముత్యాలప్ప, జెక్కిరెడ్డిపల్లి నాగభూషణ, మహాలింగ తదితరులు వినతిపత్రాన్ని సమర్పించిన వారిలో ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మండల పూజ



హిందూపురం మేజర్ న్యూస్: - పట్టణంలోని నంది సర్కిల్లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారి మండల పూజా మహోత్సవ కార్యక్రమాన్ని బాలాజీ గురు స్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మూలవిరాట్ కు అభిషేకాలు నిర్వహించి, విశేషంగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, పూజలు నిర్వహించారు. అదేవిధంగా కలశాలను కొలువుదిర్చి స్వామివారికి అభిషేకం జరిపించారు. అయ్యప్ప మాలదారుల భజనలతో ఆలయం మారుమ్రోగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారికి పూజలను నిర్వహించారు. అనంతరం దాతలు ఎన్.సత్యనారాయణ, ఎన్ఎస్ లలిత ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పాంచజన్య పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**హిందూపురం మేజర్ న్యూస్:–** పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని అత్యంత ఆనందోత్సాహాల మధ్య జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పి.ఎస్. శ్రీనివాసులు, ట్రెజరర్ డి.ఎస్. నందకుమార్, గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలకు శుభారంభం చేశారు. 1 వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు విద్యార్థులు 200 నమూనాలను ప్రదర్శించారు. పాఠశాల అధ్యక్షులు మాట్లాడుతూ గణితం సులభమైన శాస్త్రం అని, ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆవిష్కరణల్లో మన దేశ ప్రత్యేకతలు అనేకం ఉన్నాయని, 0 విలువను ప్రపంచానికి తెలియజేసినది భారతదేశమేనని తెలిపారు. గణితం అర్థం చేసుకుంటే అంతకంటే సులభమైన శాస్త్రం మరొకటి లేదనీ. అబాకస్, వేదిక్ మాథ్స్, ఎ ఐ ఇన్ మ్యాథమెటిక్స్ వంటి అధునాతన పద్ధతులతో గణితాన్ని మరింత సులభతరం చేశారనీ అన్నారు. సామాన్యుల మాటల్లో లెక్కల సబ్జెక్ట్ వస్తే అన్ని సబ్జెక్టులు సులభమే అంటారని, ఇది గణితంలో పట్టుదల ఉన్న విద్యార్థుల మెదడు చురుకుగా ఉంటుందనే సామెత అని వివరించారు. చిన్న తరగతుల నుంచే అన్ని సబ్జెక్టుల్లో గణితంలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నత చదువుల్లో ప్రగతి సాధిస్తారని, శాస్త్రీయ, సాంకేతిక రంగాల్లో దేశ అభివృద్ధికి గణితం ప్రముఖ స్థానం వహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నాట్య కార్యక్రమాలు, ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ గాయిత్రి , అసిస్టెంట్ ఒఫీసర్ భాస్కర్ , అసిస్టెంట్ హెడ్ మిస్ట్రెస్లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున**



ఆత్మకూరు మేజర్ న్యూస్ :మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున అన్నారు . సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడాని నిరసిస్తూ సిపిఐ నాయకులు రాప్తాడు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో విజయలక్ష్మి కి వినతి పత్రాన్ని అందించారు . ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మల్లికార్జున ,రామకృష్ణుడు మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి బి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించింది ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమి ఉండదు. వేతనాలు పెరుగుదల పని దినాల తెంపు సవ్యంగా లేకపోవడం సగటు వేతనం 240 తగ్గించడం జరిగింది. ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసింది చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తున్నది అందువల్ల రాను రాను పని అనే గ్యారెంటీ అనేది తీసేస్తారేమో అని అనుమానం కూడా ఉంది రాష్ట్రాల మీద భారం మోపివిధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది. గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90% నిధులు రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది వేతనాలు కూడా ఇంతకు మునుపు వస్తున్న 260 రూపాయల సగట వేతనం కాకుండా 240 రూపాయల సగటున వచ్చే విధంగా కేంద్రం కుట్రలు చేస్తోందని వెంటనే యధావిధిగా పాత విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యారంగంలో కార్పోరేటికరణ ధోరణిని సాగనివ్వం..

**యుటిఎఫ్ రాష్ట సహాధ్యక్షులు సురేష్ కుమార్**
**జిల్లా యుటిఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, అనంతపురం జిల్లా కౌన్సిల్ సమావేశం ఉపాధ్యాయ భవన్ లో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. ప్రభుత్వం సంస్కరణల మాటున విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ సంక్షోభంలోకి నెట్టుతుందని రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 18 నెలలు అయినా ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా బోధనేతర పనులు రోజు,రోజుకు పెంచడం ఉపాధ్యాయులను మనో వేదనకు గురి చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను దూరం చేయడమే అన్నారు. పెండింగ్ లో ఇప్పటికి 30 వేల కోట్లు బకాయిలు అలాగే ఉన్నాయని ,రిటైర్డ్ అయిన వారికీ ఇప్పటికి గ్రాట్యుటీ ఎన్కాష్మెంట్ అలాగే ఉన్నాయని, పి ఆర్ సి కి నూతన కమిటీ వేయకుండా మీనామీసాలు లెక్కిస్తుందని పెండింగ్ డి ఎ లు కూడా ఇవ్వడం లేదని, సిపిఎస్ పై ఎలాంటి నిర్ణయం ప్రకటించకుండా ఉందని 2023 జూలై నుండి ఇవ్వవలసిన పిఆర్సి పై కనీసం ఐ ఆర్ 30 శాతం ప్రకటించాలని , 2010కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఎస్ ఎస్ సి విద్యార్థులకు హాలిడేస్ లో తరగతులు మినహాయించాలని, ఎన్ ఈ పి 2020 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆఫీస్ బేరర్లు గోవిందరాజులు, లింగమయ్య, రమణయ్య రామప్ప చౌదరి సరళ,రాఘవేంద్ర జిల్లా కార్యదర్శులు అర్జున్, ప్రమీల, అబ్దుల్ వాహబ్, శేఖర్, సంజీవులు, రవికుమార్ రాముడు సుబ్బారాయుడు,ఆడిట్ కన్వీనర్ చంద్రమోహన్, మండల భాద్యులు పాల్గొన్నారు. రాష్ట్ర సహాధ్యక్షు లు సురేష్ కుమార్, ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. రాష్ట్ర ఆడిట్ మెంబెర్ రమణయ్య సహకరించారు.

**యు టి ఎఫ్ జిల్లా నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నిక**

జిల్లా గౌరవ అధ్యక్షులు గా వై. వెంకట రామి రెడ్డి, అధ్యక్షులు గా వి. కోటేశ్వరప్ప సహాధ్యక్షులు రామప్ప చౌదరి, సరళ, ప్రధాన కార్యదర్శి గా ఈశ్వరయ్య కోశాధికారిగా రాఘవేంద్ర, జిల్లా కార్య దర్శులు గా అర్జున్, ప్రమీల, రవికుమార్,చంద్ర మోహన్, రాముడు, శేఖర్,సంజీవ్,ఓబులేసు, రామాంజి నేయులు, రాష్ట్ర కౌన్సిలర్స్ గా గోవిందరాజులు, లింగమయ్య, దేవేంద్రమ్మ, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా గంగాధర్ లను ఏకగ్రీవంగా గా ఎన్నుకున్నారు .

# హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి..



తాడిపత్రి, మేజర్ న్యూస్:హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు రమేష్ నాథ్ రెడ్డి సోమవారం పిలుపునిచ్చారు. పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ దగ్గర ఉన్న హిందూ సమ్మేళన%శీ% కార్యాలయం నందు పాత్రికేయులసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రమేష్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. మంగళవారం 23న సాయంత్రం 4గం లకు గాంధీ కట్ట వద్ద నుండి పోలీస్ స్టేషన్ సర్కిల్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే శనివారం 27న పట్టణంలోని శివాలయం వద్ద ఉన్న శిరిడి సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీ కమలానంద భారతి స్వామి పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తలు ఉపన్యాసాలు, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున తాడిపత్రి పట్టణ పరిసర ప్రాంతాల్లో ప్రజలు, హిందూ బంధువులందరూ విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆనంద్ రెడ్డి, హిందూ సమ్మేళన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శివరం గ్రామపంచాయతీ పేలుబండ గ్రామం నందు స్థానిక నాయకులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడుగా ప్రస్థానం పొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ప్రజాదారణ పొందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పేదలకు నవరత్నాలను అందించి పేదలకు ఓ ఆపద్బాంధవుడిగా ఆదుకున్న ఏకైక నాయకుడు మా జగన్మోహన్ రెడ్డి అంటూ నాయకులు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రసాద్, యువజన పంచాయతీ అధ్యక్షులు మల్లికార్జున, వార్డ్ మెంబర్ విశ్వనాథ్, ఎస్సీ సెల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ బసవరాజు, పంచాయతీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజు, యువ నాయకులు టీ చంద్రశేఖర్, కె మంజునాథ్, వెంకటేష్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు డీలర్లు, మాజీ వాలంటీర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణిత దినోత్సవం.



కుందుర్పి,మేజర్ న్యూస్ గణితమేధావి శ్రీనివాస్ రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ గణితదినోత్సవ కార్య క్రమాన్ని కుందుర్పి మండ లంలో సోమవారం ఘనం గా నిర్వహిం చారు. మండల కేంద్రమైన కుందుర్పిలో శ్రీరాధాస్వామి విద్యాలయం లో ప్రథమ ఉపాధ్యాయురాలు సుశీలరాజు అధ్యక్షతన, మండలపరిధిలోని ఆపిలేపల్లి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు బీసీ తిమ్మప్ప ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణితమేధావి శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాస్ రామానుజన్ ప్రత్యేకతను తెలియజేశారు. రాధాస్వామిపాఠశాలలో జాతీయ గణితదినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులతో మాథ్స్ ఇంగ్లీష్ అక్షరాల ఆకారంలో విద్యార్థులను కూర్చోబెట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. గణితంలో క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రథమ,ద్వితీయ బహుమతులను సర్టిఫికెట్లను అందించగా ఆపిలేపల్లి పాఠశాల విద్యార్థులకు గణిత దినోత్సవ ప్రత్యేకతను ప్రధానోపాధ్యాయులు బిసి తిమ్మప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రంగనాయకులు, దిలీప్ కుమార్ హనుమంత రాయుడు,యామిని, ఉమాదేవి, హరిత,తేజస్విని, ప్రతిభ, మౌనిక,వీరాదేవి, మీనాక్షి,కేరళ ఉపాధ్యాయులు ప్రణీత డయల్,శేనీ,డయల్, అపనేపల్లి హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

## తాలూకా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

చెన్నై కొత్తపల్లి: మేజర్ న్యూస్ డిసెంబర్ 22:శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వి.బి. భాస్కర్ రెడ్డి చెన్నై కొత్తపల్లి తాలూకా యూనిట్‌కు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ ఎన్నికలు కో–ఆప్షన్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 24 డిసెంబర్ 2023 (ఆదివారం) మధ్యాహ్నం 1:00 గంటలకు ఎన్.ఎస్. గేట్ పి.హెచ్.సి హెల్త్ సెంటర్ నందు చెన్నై కొత్తపల్లి, రామగిరి మరియు కనగానపల్లి నందుమండలాల్లో పని చేస్తున్న గ్రూప్–1 కేడర్ అధికారుల నుండి ఆఫీస్ సబార్డినేట్ స్థాయి ఉద్యోగుల వరకు అందరూ ఈ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని అధ్యక్షులు కోరారు.

## ఆర్ఎంపి ముసుగులో వైద్య సేవలను నియంత్రించాలి

### గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చకరి రవి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఆర్ఎంపి డాక్టర్ల ముసుగులో కొందరు అన్ని రకాల వైద్య సేవలను అందిస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గుంతకల్ రెవెన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చకరి రవి డిమాండ్ చేశారు. సోమవారం సంబంధిత వినతి పత్రాన్ని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో తహసీల్దార్ ఎస్. మహబూబ్ బాషా కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.ఎం.పి డాక్టర్లు అరకొర జ్ఞానంతో ఎలాంటి అర్హత లేకున్నా వైద్య సేవలు అందించడం దారుణమని వాపోయారు. కొందరు మెరుగైన వైద్యం పేరుతో రోగులను కార్పొరేట్ ఆసుపత్రులకు పంపుతూ కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారని మండిపడ్డారు. ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం అందించడానికి మాత్రమే అర్హులని, అయితే వారు రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నారని, గ్లూకోజ్ బాటిల్స్, రక్తమార్పిడి, అబార్షన్లు, సిటీ స్కాన్, ఎమ్మార్ఐ ల్యాబ్, ఆపరేషన్లలో కమిషన్లు తీసుకుంటూ పేదల ప్రాణాలతో పోవడానికి కారణమవుతున్నారని తెలిపారు. గుంతకల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆర్ఎంపీల ఆగడాలని నియంత్రించాలని మానిటరింగ్ కమిటీ సభ్యులు చకరి రవి కోరారు.

## దేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

### సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

### గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ కు ఘన నివాళి

### ఎంఈఓ హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు



బెలుగుప్ప, మేజర్ న్యూస్.: భారతదేశపు కీర్తిని అపారమైన మేధస్సుతో ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన అపారమైన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని మండల విద్యాశాఖ అధికారి 2 హరికృష్ణ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన బెలుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 2 హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు హాజరయ్యారు. వీరు కరస్పాండెంట్ మారెన్న, ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి భారతీయ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో శ్రీనివాస రామానుజన్ ఒకరు అని పేర్కొన్నారు. ఆయన అపార గణిత మేధాశక్తికి దేశం గర్వించ దగ్గదన్నారు. ఆయన జీవిత విశేషాలను, ఆయన కనుగొన్న గణిత సూత్రాలను, మ్యాజిక్ స్క్వేర్ 1729, తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ గణితంలో రాణించాలన్నారు. మన నిత్య జీవితం గణితంతో ముడిపడి ఉందన్నారు. అనంతరం విద్యార్థులు గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ వివరిస్తూ, మ్యాథ్స్ క్లబ్ ద్వారా విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల గణిత నమూనాల సహాయంతో వివరించడం ఎంతగానో ఆకట్టుకుంది. గణితంలో గమ్మత్తులు, మెజర్మెంట్ పార్క్, గణితం స్కిట్ ను చిన్నారుల వేషధారణలతో అద్భుతంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు కరస్పాండెంట్ మారెన్న పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ తిప్పేస్వామి ఉపాధ్యాయ బృందం సంధ్య, శైలజ, భారతి, రషీద, మమత, నాగవేణి, మాలశ్రీ, శిరీష,ఎర్రిస్వామి, నవీన, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### సిపిఐ మండల కార్యదర్శి ఎం గౌస్ పీరు

కనేకల్లు, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో విజయసింహారెడ్డికి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్ పీరు మాట్లాడుతూ ప్రభుత్వం కాంగ్రెస్ యుపిఏ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు మన భారత దేశంలో గ్రామాలలో ఉపాధి లేక వలసలు పోతున్న సమయంలో అప్పట్లో సిపిఐ పార్టీ పార్లమెంట్లో పేద ప్రజల కూలీలకు ఉపాధి లేక ఆకలితో అలమటిస్తుంటే తక్షణమే గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు పార్లమెంట్లో పోరాడి ఆ ప్రభుత్వం నుండి జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈ పేరు పెట్టాలని అప్పట్లో సిపిఐ పార్టీ వామపక్షాలతో సంప్రదింపులు చేసి ఆ పేరును పార్లమెంట్లో రాజ్యసభలో ఆ చట్టం చేసి ఉపాధి కల్పించారు. ప్రస్తుతం ఎన్డీఏ మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు తొలగించి కొత్త పేరు తెరపైకి తేవడం దాని పేరు వి బి జి రామ్ అనే పేరు పైన ఉపాధి చట్టం పార్లమెంట్లో బిల్లును ప్రవేశం పెట్టారు. ఆ బిల్లుకు ఆమోదించాలని గౌరవ పార్లమెంట్ స్పీకర్ ని బిజెపి కోరగా ఆ బిల్లుకు



ఆ పేరుకు పార్లమెంట్లో వామపక్షాలు ప్రజా సంఘాలు ఆ బిల్లుకు వ్యతిరేకించడం జరిగింది అన్నారు. ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం వామపక్షాల ఆమోదం పొందకుండా వారికి మిత్రపక్షాల ఎంపీలు ఉన్నందున మొండి వైఖరిగా వారు పెట్టిన బిల్లును ఏకపక్షంగా ఆమోదం పొందారు కాబట్టి ఆ బిల్లును రాజ్యసభకి పంపించే సమయంలో రాజ్యసభలో బిజెపికి మెజార్టీ లేనందున అక్కడ ఆ బిల్లును వ్యతిరేకించడం జరిగింది. కాబట్టి ఆ బిల్లు తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ పార్టీగా వామపక్షాలు తరుపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం గౌస్, ఇన్సాఫ్ కమిటీ ఎస్సిటీ నెంబర్ కాకడి జిలాన్, సీనియర్ కార్మిక సంఘం నాయకులు లక్ష్మణ, తిప్పేస్వామి, దాదా పీర్, ఆసిఫ్, దేవరాజ్, రవి ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, మండల సహకార దర్శి, శర్మాస్ బి, పద్మ మండల కోశాధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.

## రోజు 50 వేల మంది కూలీలు ఉపాధి పనులకు వచ్చేలా చూడాలి..

### నాణ్యతగా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి..

### వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రతి రోజు 50 వేల మంది కూలీలు ఉపాధి పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఉపాధి హామీ పథకం, ఎపిఎంఐపి, హౌసింగ్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద రోజు 28 వేల మంది కూలీలు పనులకు వస్తున్నారని, దానిని మరింత పెంచి 50 వేల మంది కూలీలు పనులకు వచ్చేలా చూడాలన్నారు. మంజూరులు తీసుకున్న హార్టికల్చర్ ప్లాంటేషన్, అవెన్యూ, బండ్, ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ ను లక్ష్యం మేరకు పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్లకు సంబంధించి ఇంతకుముందు పూర్తయిన వాటిలో వచ్చేనెల మూడవ శనివారంలోపు మెయింటెనెన్స్ కోసం రీఓపెన్ చేయించాలని, వాటిలో పూడిక తీయించాలన్నారు. ఆర్ఓఆర్ కేసులను ఆర్డీఓల స్థాయిలోనే పరిష్కరించాలని, కేసులు పెండింగ్ ఉన్నాయని కలెక్టరేట్ కి రాకూడదని, వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పెండింగ్ ఉన్న ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి ఓఆర్పిఎంఎస్ లో 15 రోజులలోపు నమోదయి ఉండాలన్నారు. గ్రామస్థాయిలో వీఆర్వోలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, వారు అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై దృష్టి పెట్టాలన్నారు. అర్జీలను ఆధారాలతో పరిష్కరించాలని, ఊరికే క్లోజ్ చేయడానికి వీలులేదని, అలా ఎవరైనా పరిష్కరించినట్లు తేలితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీల పరిష్కారంపై సోమవారం నుంచి శుక్రవారం వరకు పరిశీలించాలని, అందులో లోపాలు ఉంటే తగిన చర్యలు చేపట్టాలన్నారు. పిజిఆర్ఎస్ కి సంబంధించి కొన్నింటికి ఎండార్స్మెంట్ ను చేతితో రాసి ఇస్తున్నారని, చేతితో రాసి ఇచ్చిన ఎటువంటి ఎండార్స్మెంట్ ఒప్పుకోమని, అలాంటివి దొరికితే వారిపై చర్యలు చేపడతామన్నారు. క్షేత్రస్థాయి అధికారులు వారి పరిధిలో లేని కేసులు పైఅధికారికి పంపించామని చెప్పి పరిష్కారం చేస్తున్నారని, అలా క్లోజ్ చేసిన కేసులకు సంబంధించి ఈ ఆఫీస్ ఫైల్ నెంబర్ ఎండార్స్మెంట్లో రాయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులందరూ ఈ ఆఫీస్ కు మారాలని ఆదేశాలు ఇచ్చారని, ఏ ఫైల్ ని కూడా ఫిజికల్ గా పంపడానికి వీలులేదని, తహసీల్దారులు, ఆర్డీవోలు నుంచి ఫిజికల్ ఫైల్ పంపించరాదన్నారు. కలెక్టరేట్ లో కూడా ఏ ఫిజికల్ ఫైల్ తీసుకోవడానికి వీలు లేదని, 100 శాతం ఈ ఆఫీస్ కు అందరూ మారాలన్నారు. ఈ ఆఫీసుకు సంబంధించి ప్రతిరోజు ఒక గంట సమయం ఎన్ఐసి నుంచి శిక్షణ ఇవ్వాలని, ఇది అన్ని శాఖల అధికారులు ఉపయోగపడుతుందన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలు పెండింగ్ ఉండడానికి వీలులేదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కేఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పీడీ శైలజ, ఏపీఎంఐపి పీడీ రఘునాథ్ రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీం బాషా, పిఆర్ ఎస్ఈ సుబ్బరా యుడు, జడ్పి సిఈఓ శివ శంకర్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెలిగొండ, బూదగవిలో ప్రాపర్టీ కార్డుల పంపిణీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిశీలించి అభ్యంతరాలను సరిదిద్దిన తర్వాతే ప్రాపర్టీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని వెలిగొండ, బూదగవి గ్రామాల్లో సోమవారం స్వామిత్వ గ్రామసభ డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ కార్యదర్శి శ్రీరాములతో కలిసి పిపిఎం ధ్రువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో స్వామిత్వ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇందులో పాల్గొని సర్వే వివరాలు సరిచూసుకోవాలని, ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజలు నుంచి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి వాటిని సరిదిద్దిన తర్వాతే ప్రాపర్టీ సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చంద్రకళ, కృష్ణ కీర్తి, తెదేపా నాయకులు గురు, గ్రామ సర్వే అనిల్, ప్రజలు పాల్గొన్నారు.

## అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వినతుల స్వీకరణ

### -నాలుగు శాఖల అధికారులు మాత్రమే హాజరు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ప్ర జా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వ హించారు. ఇన్చార్జ్ తహశీల్దార్ మోహన్ కుమార్ ఆదేశాలతో డిప్యూటీ తహశీల్దార్ డి.రాజా, ఆర్ఐ యువతేజ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. హౌసింగ్ ఏఈ శివారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్,ఐసిడిఎస్ సూపర్ వైజర్లు పరిష్కార వేదికలో పాల్గొన్నారు. మండలంలోని మిగిలిన ప్రధాన శాఖల అధికారులు పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేదు. ప్రతి సోమవారం అర్బన్ తహ శీల్దార్ కార్యాలయంలో కేవలం నాలుగైదు శాఖల అధికారులు మాత్రమే ప్రజా సమస్యల పరిష్కార వేదికను హాజరౌతూ..తూతూమంత్రంగా ముగిస్తున్నారు.

## నివాళులర్పించిన ఎమ్మెల్యే కందికుంట

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎగువతోట్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, రిటైర్డ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తోట్లి కృష్ణారెడ్డి మృతి పట్ల కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం మృతిని నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పార్టివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కఠిన సమయంలో పార్టీ తరఫున పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత మండల అధ్యక్షుడు కావడీ ప్రవీణ్ కుమార్, సీనియర్ టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, యువ నాయకుడు మబ్బు అనిల్ కుమార్ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బోర్లు వేయించే రైతులూ...
## తస్మాత్ జాగ్రత్త

రాయదుర్గం, మేజర్ న్యూస్: తమ వ్యవసాయ పొలాల్లో బోర్లు వేయించే సమయంలో కాస్త జాగ్రత్తలు పాటించాల్సిన అవసరముందని బోర్లు వేసి మోసపోయిన రైతులు హెచ్చరిస్తున్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో మొత్తం 18 రిగ్ బోర్ లారీలు ఉన్నట్లు తెలిపారు. అయితే బోర్లు వేయించడానికి బ్రోకర్లను ఆశ్రయిస్తే వారు 19 అడుగులు బిట్ రాడ్ తో బోర్లు వేసి, 20 అడుగులకు లెక్కలు చేస్తున్నారని వాపోయారు. రైతులు ఒక్కో బోరును కనిష్టంగా 250 అడుగులు నుండి 600 అడుగుల వరకు వేస్తున్నారన్నారు. వంద అడుగుల బోరుకు 5 అడుగులు తక్కువ అంటే 95 అడుగులు మాత్రమే వేసి, లెక్కలు మాత్రం వంద అడుగులకు వేసి రైతులను మోసం చేస్తున్నారని కొంతమంది బాధిత రైతులు వాపోతున్నారు. అంటే 5 వందల అడుగుల లోతుకు బోర్లు వేయించిన రైతులు కనీసం 25 అడుగులకు అనవసరంగా ముక్కు పిండి డబ్బు వసూలు చేస్తున్నారని తెలిపారు. కావున వ్యవసాయ భూముల్లో బోర్లు వేయించే రైతులు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నారు. బిట్ రాడ్ ల కొలతను పరీక్షించిన పిమ్మటే బోర్లు వేయించాలని బాధిత రైతులు తెలియజేస్తున్నారు. 19 అడుగులు బిట్ రాడ్ తో బోర్లు వేస్తూ మోసం చేస్తున్న బోర్ల మధ్యవర్తులను నిలదీయాలని సూచిస్తున్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు
## తప్పనిసరిగా హాజరుకాలేరా ?

-ప్రతి సోమవారం హాజరయ్యేది ఐదారు శాఖల అధికారులే
-నెలలో కనీసం ఒక్క వారం కూడా హాజరు కాని పలుశాఖల అధికారులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయం లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కేవలం ఆ ఐదారు శాఖల మండల అధికారులు, సిబ్బంది హాజరౌతున్నారు. కొన్ని శాఖల మండల అధికారులు అయితే నెలలో కనీసం ఒక్క వారం కూడా వారు హాజరు కారు...కింది సిబ్బందిని కూడా పంపరు. స్పందనలో ఆ శాఖలకు సంబంధించి వినతులు వస్తే తహశీల్దార్ తీసుకుని ఆయా శాఖల అధికారులకు పంపిస్తున్నారు. ప్రజా పరిష్కార వేదికలో మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ఉండాలని జిల్లా కలెక్టర్ నుంచి స్పష్టమైన ఆదేశాలు న్నాప్పటికి మండలంలోని పలు ప్రధాన శాఖల అధికారులు..తమ శాఖల ఉన్నతాధికారులతో సమావేశాలు, ఫీల్డ్‌కు వెళ్లాలి, వీడియో కాన్ఫరెన్స్ పేరుతో పరిష్కార వేదికకు హాజరుకావడం లేదు. ఈ సోమవారం కూడా తహశీల్దార్ మోహన్ కుమర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిష్కార వేదికలో ఎంపీడీవో పి.దివాకర్, సర్వేయర్ రఘునాథ్, ఏవో వెంకట్‌కుమర్, ఏపీవో నాంచారమ్మ, హౌసింగ్ ఏఈ సంపత్, పీఆర్ జెఈ శేషయ్య, పశుసంవర్ధశాఖ నుంచి డా.ఉషారాణి, ఐసిడిఎస్ ఉద్యోగులు మాత్రమే ఉదయం 10:40 గంటలలోపు పరిష్కార వేదికలో ఉన్నారు. మిగిలిన శాఖల అధికారులు పరిష్కార వేదికలో కనిపించలేదు. అయితే స్పందన కార్యక్రమంలో భూ సమస్యలపై ఎనిమిది ఫిర్యాదులు వచ్చినట్లు తహశీల్దార్ మోహన్‌కుమర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సందీప్, సీనియర్ అసిస్టెంట్ యోగేంద్ర పాల్గొన్నారు.

## పల్స్ పోలియో ను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర అబ్జర్వర్

లేపాక్షి మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర అబ్జర్వర్ నాగేంద్రబాబు లేపాక్షి ప్రాథమిక కేంద్రం పరిధిలో ఆకస్మిక తనిఖీ చేశారు 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నారా లేదా అని తనిఖీ నిర్వహించి నేరుగా చిన్నారుల తల్లిదండ్రులతో వారే మాట్లాడడం జరిగింది , రాష్ట్రాలప్తంగా ఆదివారం నాడు పల్స్ పోలియో కార్యక్రమం జరిగిన విషయం విధేయతమే , ఆ తర్వాత రెండు రోజులపాటు వైద్య సిబ్బంది డోర్ టు డోర్ వెళ్లి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించారా లేదా అని నిర్ధారించుకొని వేయించుకొని వారికి పల్స్ పోలే చెక్కులు వేస్తున్నారు ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి మొదటి రోజున ఎంతమంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు, రెండో రోజున ఎంతమందికి వేశారు అని అడిగి తెలుసుకున్నారు , మొదటి రోజున 4857 మంది చిన్నారులకు, రెండో రోజున 45 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు . రికార్డులు పరిశీలించి



ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు,

### లేపాక్షి ఆలయం సందర్శన

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయాన్ని పల్స్ పోలియో రాష్ట్ర అబ్జర్వర్ నాగేంద్రబాబు సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన లేపాక్షిలో పర్యటించి లేపాక్షి ఆలయం యొక్క విశిష్టతను తెలుసుకున్నారు ఆ తర్వాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ చిరంజీవి, రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, బిల్ కలెక్టర్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మడకశిరలో జరిగే అభినందన సభ ను విజయవంతం చేయండి

### సింగల్ విండో అధ్యక్షుడు గణేష్

అమరాపురం మేజర్ న్యూస్: మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ కుటుంబ సభ్యులందరూ మడకశిరలో జరిగే అభినందన సభ విజయవంతం చేయాలని మాజీ మండల కన్వీనర్, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ తెలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ మన మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు మరియు టీటీడీ బోర్డు సభ్యులు, యువ నాయకులు, నిజాయితీ నిబద్ధతతో తెలుగుదేశం పార్టీ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న "ఎమ్.ఎస్,రాజు" ని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించిన శుభ తరుణంలో, వారు నియోజకవర్గానికి విచేస్తున్న సందర్భంగా 24-12-2025వ తేదీ బుధవారం ఉదయం 10.00 గంటలకు మడకశిర పట్టణంలోని



వాల్మీకి సర్కిల్ వద్ద స్వాగతం పలికి ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని వాల్మీకి, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులార్పించి, అనంతరం మడకశిర నియోజకవర్గ ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ.గుండుమల తిప్పేస్వామి స్వగృహానికి చేరుకుని ఆయన ఆశీస్సులు పొంది అక్కడి నుండి ఇరువురు వైయస్సార్ సర్కిల్, రాజీవ్ గాంధీ సర్కిల్ మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "అభినందన సభ" లో పాల్గొనడం జరుగుతుందన్నారు. కావున అమరాపురం మండలంలో ఉన్న కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.

## హిందూపురం పట్టణంలో ద్విచక్ర వాహనం పై పర్యటించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సతీష్ కుమార్ హిందూపురం పట్టణంలో ద్విచక్ర వాహనంపై పర్యటించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లను పరిశీలించిన ఆయన, ట్రాఫిక్ నియంత్రణ, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, అసాంఘిక కార్యకలాపాలను అడ్డు కోవడం పై డిఎస్పీ, స్థానిక సిఐ లకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. పట్టణ ప్రజల భద్రతను మరింత బలపరచడానికి ఈ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ట్రాఫిక్ గొడవలు, చోరీలు, ఇతర క్రైమ్‌లను నివారించేందుకు పోలీసులు లోకల్ గా ఉండాలని, క్రైమ్ ప్రివెన్షన్ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, కరీం, జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



తాడిపత్రి, మేజర్ న్యూస్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణకాండను ఖండిస్తూ విశ్వ విందు పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గాంధీ కట్ట వద్ద నుండి పోలీస్ స్టేషన్ గుండా ఎల్లనూరు రోడ్డు సర్కిల్ మీదుగా తిరిగి పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందువులు తమ వంతు బాధ్యతగా బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మతోన్మాద దాడులను ఖండిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిందు పరిషత్ రాధాకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా నాగ రాగిణి, రజక డైరెక్టర్ రామాంజనేయులు, సింగరి లక్ష్మీనారాయణ, పోతుల గంగాధర్ యాదవ్ మరియు విశ్వ విందు పరిషత్ సభ్యులు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవి బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్న ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్..

### ప్రజల హృదయాల్లో నిలిచిపోయే విధంగా పనిచేస్తాం...



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజల హృదయాల్లో నిలిచిపోయే విధంగా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన తరపున పదవులు పొందిన ప్రజా ప్రతినిధులు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లకు ఉద్బోధించారు. మంగళగిరి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పదవి బాధ్యత కార్యక్రమానికి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. హక్కులు మాత్రమే కాదని.. బాధ్యతలు కూడా సమర్థవంతంగా నిర్వర్తించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. పదవి బాధ్యత కార్యక్రమం లో అధినేత పవన్ కళ్యాణ్ సందేశం తమలో ఎంతో స్ఫూర్తిని నింపిందని.. ఆయన అడుగుజాడల్లో సుపరిపాలన అందించే దిశగా తామందరం ఐకమత్యంగా పనిచేస్తామని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మీడియాకు తెలిపారు.

## వెంకటరమణ నాయక్ కుటుంబానికి ఆర్థిక చేయూత.

### - యూనియన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయల అందచేత.



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుర్రపు కొండ గ్రామానికి చెందిన వెంకట రమణ నాయక్ ఆకస్మికంగా సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మడకశిర సింహగిరి ఫోర్ వీలర్ ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సభ్యులు కలిసి సోమవారం గుర్రపు కొండ గ్రామానికి చేరుకొని వెంకటరమణ నాయక్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం యూనియన్ తరపున తమవంతుగా బాధిత కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ రవి, ట్రెజరరీ సోము, సెక్రటరీ సైఫుల్లా, సభ్యులు దాదు, జేభి ఉల్లా, హనుమంతే గౌడ్, నరసింహ, రమేష్ బాబు, రంగనాథ్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ చట్టానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం సిగ్గుచేటు

**కేంద్రం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం**

**ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు**

**టిడిపి, జనసేన బిల్లు ఆమోదంపై పై తక్షణం స్పందించాలి**

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్**

**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వికసిత్ భారత్ ఫర్ గ్యారెంటీ రోజ్ గార్ మరియు మిషన్ అజీవిక గ్రామీణ్ అనే కొత్త బిల్లును తీసుకువచ్చి, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటని, ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ హెచ్చరించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించి కొత్త బిల్లును తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ  సోమవారం కళ్యాణదుర్గం ఆర్డీవో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి కళ్యాణదుర్గం ఆర్డీవో



గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రూరల్ మండల కార్యదర్శి ఆంజనేయులుతో కలిసి ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి మహాత్మా గాంధీ పేరును తొలగించి వి బి జి రామ్ జి బిల్లును ఆమోదించడం దుర్మార్గమని, బిజెపి ప్రభుత్వం మహాత్ముని అవమానించడమే అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించింది అన్నారు. సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిల్లు అమలుపై తక్షణం స్పందించాలని వారు అన్నారు. 90 శాతం కేంద్రం 10% రాష్ట్రం నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిబంధన తొలగించి రాష్ట్రాలపై భారం మోపడానికి ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. సగటు వేతనాన్ని 260 నుండి 240 రూపాయలకు తగ్గించడం ఉపాధి కూలీలను దగా చేయడమే అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారు అన్నారు. మోడీ ప్రభుత్వం పేదల పట్ల నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న టిడిపి జనసేన స్పందించకపోవడం దుర్మార్గమని, చట్టం నిర్వీర్యం పై బాధ్యత వహించాలన్నారు. పదివేల కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని ఎన్డీఏలో భాగస్వామైనా టిడిపి. జనసేన మోసపూరితమైన కుట్రను వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బుడెన్, చిక్కన్న ఈరన్న, ప్రకాష్, మంజునాథ్ తిప్పేస్వామి, ఈరన్న ,తిప్పమ్మ హసీనా తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన పల్స్ పోలియో



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు బ్రహ్మసముద్రం మండలంలోని పాల వెంకటాపురం పరిధిలోని జింకలదొడ్డి అనే రవాణా సౌకర్యం లేని ప్రాంతంలో ఐదేళ్లలోపు చిన్నారులకు కళ్యాణదుర్గం ప్రోగ్రాం ఆఫీసర్, వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, పీహెచ్ఎన్ ఆదిబయమ్మ, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, ఆశా వర్కర్ చాముండి పాల్గొన్నారు. అలాగే బ్రహ్మసముద్రం మండలం సూగేపల్లి  నందు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుమార్ పోలియో చుక్కలు వేశారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని బేతాపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం రంగనాథ ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రంగనాథ గణిత ఉపాధ్యాయులు నరేంద్రనాథ్ గౌడ్. నిరుపమ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ తమ జీవితాన్ని గణిత శాస్త్ర అభివృద్ధికి అంకితం చేసి ఎన్నో క్లిష్టమైన గణిత సూత్రాలను కనుగొని విశ్వానికి అందించిన అపూర్వ మేధావి అని కొనియాడారు. భారతదేశ గణిత శాస్త్రానికి ఆయన చేసిన సేవలు గురించి వివరించారు. ఆయన ఆలోచనలు కృషి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. రామానుజన్ చిన్న వయసులోనే గణితంలో అసాధారణ ప్రతిభను చూపించి ప్రపంచం గర్వపడేలా ఎదిగారనీ అన్నారు. విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు క్విజ్ వ్యాచారచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబులపతి రామకృష్ణ సులోచన శివప్రసాద్ సాధన రవీంద్రనాథ్ రెడ్డి విజయ కుమారి నాగరాజు రత్నకుమారి సురేష్ నవీన్ లక్ష్మి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## సకల శాస్త్రాలకు మూలం గణితం...

### ఆర్థిక రంగానికి ఆయువుపట్టు

**జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సకల శాస్త్రాలకు మూలం గణితం అని, అన్ని శాస్త్రాలకు జనని వంటిదని, ఆర్థిక రంగానికి గణితమే ఆయువుపట్టు లాంటిదని ఎంఈఓ2 రమాదేవి, పాఠశాల హెచ్ఎం అనిత అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జగద్విఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు సర్ శ్రీనివాస్ రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని హెచ్ఎం అనిత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్రజ్ఞులు సర్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ 2 రమాదేవి, ప్రధానోపాధ్యాయురాలు అనిత  మాట్లాడుతూ గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినానికి గుర్తుగా ప్రతి ఏడాది డిసెంబర్ 22వ తేదీన జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తిని ఆధునిక భారతీయ విద్యార్థులు, పరిశోధకులు పునికి పుచ్చుకోవాలన్నారు. గణితం లేకుండా ఈనాటి ప్రపంచం ఒక్క అడుగైన ముందుకు వేయలేదని తెలిపారు. దైనందిన సమస్యలకు పరిష్కారం



కనుక్కోవడానికి, శాస్త్ర సాంకేతిక పరిశోధనలు ఉపకరిస్తున్నాయని, అలాంటి పరిశోధనలకు గణితమే పునాదిగా గుర్తు చేశారు. ఎందరో ఇంజనీర్లకు శ్రీనివాస్ రామానుజన్ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థినులు గణితమునకు సంబంధించిన నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ఎంఈఓ 2 రమాదేవి, పాఠశాల హెచ్ఎం అనిత, ఉపాధ్యాయునిలు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయురాలు డి. విజయ, ఉపాధ్యాయునులు శాంతమ్మ, అనసూయ, నీరజ, రమాదేవి, మీనా కుమారి, నారాయణస్వామి, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ఉరవకొండ, బెలుగుప్ప మండలాల్లో 70 మంది బాధితులకు రూ.35,71,465 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు సోమవారం ఆర్థిక మంత్రి కేశవ్ సోదరులు పయ్యావుల శ్రీనివాసులు పెద్ద కౌకుంట్ల గ్రామంలోని ఆయన స్వగృహంలో పంపిణీ చేశారు. కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖరీదైన చికిత్స చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఆర్థిక చేయూతనిస్తోందని పయ్యావుల శ్రీనివాసులు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సాయం బాధితులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాధిత లబ్ధిదారులు ఆర్థిక చేయూత మంజూరుకు కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, ప్యారం కేశవానంద, ఎన్. నరేష్, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, మాజీ ఎంపీటీసీ చలపతి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పాస్టర్స్ సెమీ క్రిస్మస్ వేడుకలు



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం సీ అండ్ జీఎం చర్చ్ లో గొప్ప ఉజ్జీవముతో సెమి క్రిస్మస్ వేడుకలు జరిగినాయి. రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత కళ్యాణదుర్గం పాస్టర్స్ అసోసియేషన్ అద్యకులు చల్లా కిషోర్ చౌదరి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. యేసుక్రీస్తు పరిశుద్ధ జననము వలన లోకములో శాంతి సంతోషము కలిగెను ప్రార్థనలో, సువార్త ప్రకటించుటలో దేవుని ప్రేమను తెలుపుటలో ఇంకను బాద్యత కల్గి దేవుని సేవలో సాగాలని, దేవుని రాజ్య విస్తరణలో అనేకులు ఇంకను బహు ప్రయాస పడి, పట్టుదల కలిగియుండి బలముగా  కొనసాగాలని కడప రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రకాష్ వివరించారు.

సిఐజి మిషన్ వైస్ చైర్మన్ ఐసయ్య దేవుని పరిచర్యలో ఐక్యంగా దేవుని ప్రేమను పంచాలని  కళ్యాణదుర్గం మార్కెట్ చైర్మన్ లక్ష్మీ దేవి గారు మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు  గొప్ప మనసుతో మంచి కార్యములు చేశాడని ముందస్తుగ క్రైస్తవ సమాజమునకు క్రిస్మస్ శుబాకాంక్షలు తెలిపారు. గుత్తి చార్లెస్ బాబు, ఇంకా సంఘ పెద్దలు దేవ పుత్ర, మీసేవ యేసేపు, సెక్రటరీ శ్యాం బాబు ప్రభుదాస్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం గ్రేట్ మ్యాథమెటిక్స్ పితామహుడు శ్రీనివాస రామానుజం జయంతి గణిత దినోత్సవం సందర్భంగా స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ గణిత దినోత్సవంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ మల్లికార్జున, ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీనివాస రామానుజంకి పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. ప్రతి పిల్లల ప్రాజెక్ట్ వర్క్ వినడము వాళ్ళని అప్రిషియేట్ చేయడము జరిగింది. అందులో కొన్ని ముఖ్యమైనటువంటి అంశాలు తెలియజేశారు. నిజజీవితంలో ఉపయోగపడే కొలతలు పరికరాలు, ఆల్జీబ్రా ఐడెంటిటీ, పైథాగరస్ సిద్ధాంతం ఎక్స్ప్లనేషన్ దాని మోడల్, ఆరోహణ, అవరోహణ క్రమము ఏ విధంగా రాయాలి ఎలా వచ్చినా చెప్పే విధంగా ఎగ్జాంపుల్స్ తో సహా వివరించారు. బాటిల్ లో ఎక్కములు నేర్చుకోవడం, బీజ గణితమునకు సంబంధించిన కొన్ని సమస్యలను సాధించడం, టైప్స్ ఆఫ్ ట్రయాంగిల్స్, టైప్స్ ఆఫ్ యాంగిల్స్, చాట్స్, మోడల్స్  ప్రజెంటేషన్ చేయడం జరిగినది. గణిత దినోత్సవం సంబంధించినటువంటి కొన్ని ముఖ్యమైనటువంటి వివిధ రకాల ఫార్ములాస్ ను నిజ జీవితంలో ఉపయోగించుకొని పిల్లలు మోడల్స్ ను ప్రజెంటేషన్ చేయడం జరిగినది. అందులో భాగంగా  శ్రీనివాస రామానుజన్ కి ఇష్టమైనటువంటి నంబరు 1729 మోడల్ లో పిల్లల్ని కూర్చోబెట్టడం జరిగింది. ఉపాధ్యాయుల బృందము, పిల్లలు పాల్గొన్నారు.

## జగనన్న జన్మదిన వేడుకలకు రక్తదానం చేసిన వైసిపి నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుక సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ బడా నాగార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించి యువ కులు పార్టీ నాయ కులు తదితరులు తరలి వెళ్లి రక్తదానం చేశారు. దీంతో తమ అభిమాన నాయకుడు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం తమకు ఎంతగానో సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో



నల్లమాడ, మేజర్ న్యూస్ : పోలియో మహమ్మారి నుండి చిన్నారులను కాపాడడం కోసం ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని రెండవ రోజు మండల డిప్యూటీ ఎంపీడీవో హాజావలి సోమవారం మండలంలోని పలు సచివాలయాల పరిధిలోని పల్స్ పోలియో కేంద్రాలను పరిశీలించి సిబ్బందితో సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో చుక్కలను చిన్నారులకు తప్పకుండా వేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎర్రవంకపల్లి, వేళ్ళమద్ది, రెడ్డిపల్లి, వంకర కుంట, తదితర సచివాలయాలను పరిశీలించారు.

## రామాపురంలో ఎస్సీ కాలనీలో జగనన్న పుట్టినరోజు వేడుకలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కాలనీలో వైయస్సార్ సిపి నాయకులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. తమ అభిమాన నాయకుడు పుట్టినరోజు వేడుకలను మా గ్రామం నందు మా కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయమని వారు కొనియాడారు.

## పారిశుద్ధ్యం పై చర్యలు

### డిప్యూటీ ఎంపీడీవో యోగానంద



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని పలు గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంపై డిప్యూటీ ఎంపీడీవో యోగానంద స్పందించారు.. గ్రామంలో ఉండే బ్రాండ్ అంబాసిడర్ లు పనిచేయాలని ఆదేశించారు.. ఎక్కడ గ్రామాలలో మురుగు ఉండకూడదని , దానిపై బ్లీచింగ్ చల్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మండల కన్వీనర్ కు ఘన సన్మానం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నల్లచెరువు మండల కన్వీనర్ గా రెండవసారి ఎన్నికైన కన్వీనర్ రాజశేఖర్ బాబును మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ తాటి చెర్ల మహబూబ్ సాబ్ మిల్లులో సోమవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు కన్వీనర్ ను కలిసిశుభాకాంక్షలు తెలిపారు.పూలమాలలు వేసి ఘనంగాసన్మానించారు. కన్వీనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానని, పార్టీ నాయకులకు కార్య కర్తలకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. వెలుగు కార్యాలయంలో శాఖ సిబ్బంది కన్వినర్ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మాజీఎంపీపీ మాబుసాబ్, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల అంజనప్ప, వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు దేరంగుల తిరుపాల్, గిలీట్ వెంకటరమణ,ఇ.ఆనంద్, ఆంజనేయులు, రామంజులు, శ్రీనివాసులు, బయప్ప, అంజినేయులు, కృష్ణ మూర్తి, దేరంగుల శ్రీనివాసులులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన అనంత మెడికో యు. ఎస్. ఆరుష్ శ్రీవత్స

### అభినందించిన అనంత మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం.విజయశ్రీ



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 22** ఈ నెల 25 నుంచి 28 వరకు చెన్నైలో గల అమెట్ యూనివర్సిటీలో దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల టేబుల్ టెన్నిస్‌పోటీలకు ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురం మెడికో యు. ఎస్. ఆరుష్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం తరుపున ద్వితీయ స్థానము లో ఎంపికై ఈ పోటీలలో పాల్గొనడం కళాశాలకు గర్వకారణమని, టేబుల్ టెన్నిస్ లో క్రీడాకారులు అద్భుత ఆటతీరు కనబరచడం వలన యూనివర్సిటీకి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ్ శ్రీ తెలిపారు. అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలలో కూడా ఇదే రకంగా మంచి ప్రతిభ కనబరిచి దక్షిణ భారతదేశంలోని ఉత్తమ ఆటగాళ్లు అవార్డులు సాధించుకురావాలని ఉత్సాహాన్ని నింపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.నరసింహ నాయక్, తదితరులు మాట్లాడుతూ మా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ గారు వైద్య విద్యార్థులకు చదువుతోపాటు ఆటలలో కూడా బాగా రాణించాలన్న ఉద్దేశంతో మంచి వసతులు సమకూర్చడం వలన, వారిని ప్రోత్సహించడం వలన మునిపెన్నడూ లేనంతగా వైద్య విద్యార్థులు క్రీడలలో కూడా రాణిస్తున్నారని తెలిపారు.





## నూతనంగా పోలీస్ స్టేషన్ ప్రారంభం

### ప్రారంభించిన అధికారులు, పార్టీ కన్వీనర్ మోహన్ రెడ్డి

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి ఎన్ హెచ్ 150 ఏ బళ్లారి– బెంగళూరు హైవేకు వెళ్లిన నేపథ్యంలో మండల కేంద్రంలో ఉన్న పాత ఎమ్మార్వో ఆఫీసును తాత్కాలికంగా పోలీస్ స్టేషన్గా సోమవారం అట్టాసంగా ప్రారంభించారు.. తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దాస నాయక్, పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోడ సలపల్లి హనుమంత్ రెడ్డి , ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ముందుగా పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసులు గంగన్న, కే. శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, మల్లికార్జున, నాగరాజు, రంగారెడ్డి, తెదేపా నాయకులు నాగలాపురం గోవిందు, బోయ నాగ, మా కాశి వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త జగనన్న

### - సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాల సృష్టికర్త మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎం. అగ్రహారం సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. చెవిటివారిపల్లి లో సర్పంచ్ విష్ణు ఆధ్వ ర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు అభిమానులు మధ్యకేక్ కట్ చేసి సంతోషి వాతావరణంలో జగనన్న పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్సీపి పాలనలో సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉండే వారిని. నిరంతరం ప్రజల శ్రేయస్సు కై కృషి చేసిన ప్రజానే త వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు కార్యక్రమంలోసుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మహదేవ్ రెడ్డి, వినయ్ సాగర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శంకరప్ప, బీరప్ప, గోవిందప్ప, ఆత్మ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, అనిల్, అఖిల్, అంజు,శీనా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీ సాయి హైస్కూల్లో గణిత దినోత్సవ వేడుకలు



కదిరి అర్బన్, మేజర్ న్యూస్: పట్టణంలోని పాల వీధిలో ఉన్నశ్రీ షిర్డీసాయి హైస్కూల్ లో పాఠశాల చైర్మన్, కదిరి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు పసుపులేటి సురేష్ కుమార్ అధ్యక్షతన గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మాథ్స్ డే అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఉపాధ్యాయులు సత్యనారాయణ హాజరై పిల్లల గణిత శాస్త్ర పరంగా వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ ఛార్ట్స్, పిల్లల సృజనాత్మకతను మెచ్చుకున్నారు. గుడ్ మోడల్స్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా మాథ్స్ డే మానవ హారంగా ఏర్పడి గణిత పితామహుడు రామానుజన్ ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరిగా చైర్మన్ సురేష్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని అధికారులకు వినతి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :**మండల కేంద్రంలోని వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని సోమవారం తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డికి పంచాయతీ కార్యదర్శి దాదా సాబ్ కి వినతి పత్రం అందజేశారు. స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు అర్పించి బ్రిటిష్ పాలకులను తరిమి కొట్టిన మహా వీరుడి కోసం సచివాలయం 1 సమీపంలో విగ్రహం ఏర్పాటు చేయాలని నల్లమాడ మండలానికి చెందిన వడ్డెర కులస్తులు నాయకులు కోరారు. అదేవిధంగా మండలం లోని వడ్డెర కులస్తులు వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు కోసం స్పందించి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదే విధంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వడ్డే ఓబన్న జయంతి వేడుకలను జరిపే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి వడ్డెర్ల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జరిపిటి రవి, పల్లపు ప్రతాప్, భూషణ, కేశవ, నాగేంద్ర, చంద్ర, శ్రీరాములు, శీను తదితరులు పాల్గొన్నారు.

## కదిరి వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడికి మరియు ఉమ్మడి గ్రంథాలయ చైర్మన్ కు ఘన సన్మానం



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో తెలుగుదేశం పార్టీ సత్య సాయి జిల్లాకు నూతనంగా ఎన్నికైన టువంటి మడకశిర శాసనసభ్యులు, ఎమ్మెస్ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్ లను వడ్డెర నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమ శేఖర్, సామకోటి ఆదినారాయణ ,ఖాద్రి వడ్డెర్ల సంఘం అధ్యక్షులు దాబా గంగయ్య, గౌరవ అధ్యక్షులు సైదాపురం రమణ, కోరుగుంటపల్లి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హరి, మాజీ సర్పంచ్ రత్నమయ్య, మాజీ ఎంపీపీ గంగరాజు, కదిరి మండల కోకన్వీనర్ గంగమ్మ గుడి రమణ, బిజెపి నాయకులు అశోక్, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రమణమ్మ, అలాగే భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం ఆర్డీటీ గ్రౌండ్‌లో అండర్-12,14 హాకీ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని ఆర్డీటీ గ్రౌండ్‌లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులతో, ఆర్డీటీ హాకీ కోచ్ అనిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్%-%12 మరియు అండర్%-%14 బాయ్స్ %&% గర్ల్స్ హాకీ టోర్నమెంట్‌ను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ క్రీడలకు, యువతకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. ధర్మవరం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగాలంటే ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో అవసరం అని అన్నారు. కార్యక్రమంలో హాకీ కోచ్ అనిల్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తిని పెంపొందించడమే ఈ టోర్నమెంట్ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ హాకీ టోర్నమెంట్‌లో గొట్లూరు హెచ్.సి, పుట్టపర్తి హెచ్.సి, కొత్తచెరువు హెచ్.సి, ధర్మవరం ఆర్డీటీ హాకీ క్లబ్ జట్లు ఉత్సాహంగా పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు ఓబులేసు, రమేష్, సూర్యనారాయణమ్మ, సూర్యనారాయణ, బీజేపీ నాయకులు బిల్లే శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గౌడనహళ్ళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం..



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర పట్టణంలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి పాల్గొని పదవ తరగతి విద్యార్థులు పరీక్ష వ్రాయడానికి ఎగ్జామ్ ప్యాడ్ అందజేశారు అనంతరం 500 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఐదు వేల రూపాయలు బహుమతి ప్రైజ్ మనీని ప్రకటించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మూర్తి సహచర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్నం ఎస్సైగా మహమ్మద్ అర్షద్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా సోమవారం మహమ్మద్ అర్షద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి, చర్యలు చేపడతామని, యాక్షన్ గ్రామాలుగా నమోదైన గ్రామాల్లో శాంతి సామరస్యం పెంపొందించడానికి, ప్రజల సహాయ సహకారాలతో కృషి చేస్తామని, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని,రహదారుల ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# వికలాంగుల చెంతకే కలెక్టర్



పుట్టపర్తి. మేజర్ న్యూస్ : -శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వికలాంగులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 100% వికలాంగత్వం ఉన్నప్పటికీ తమకు తక్కువ చూపిస్తూ ధృవీకరణ పత్రాలు ఇచ్చారని, నడవలేని స్థితిలో ఉన్న తమకు అవసరమైన వీల్ చైర్ లు ఇవ్వాలని, వికలాంగత్వం ఉన్నప్పటికీ ఇప్పటివరకు తమకు పింఛన్ల మంజూరు కాలేదంటూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వికలాంగులు పెద్ద ఎత్తున పుట్టపర్తికి తరలివచ్చారు. కలెక్టర్ కార్యాలయంలోని గేటు వద్ద నుంచి పరిష్కార వేదిక వద్ద వరకు పెద్ద ఎత్తున వికలాంగులు ఉండడం గమనించిన కలెక్టర్ శ్యాంప్రసాద్ వారి వద్దకే వచ్చారు. కార్యాలయం బయట నేలపై పడుకున్న వ్యక్తి వద్ద నుంచి ఆటోలో కూర్చున్న వారిని, కార్యాలయం వెలుపల, లోపల ఉన్న వారిని పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు మీకు ఎందుకు పెన్షన్ మంజూరు కాలేదు, ఎంత శాతం వికలాంగత్వం ఉంది అని వివరాలను తీశారు. 100% వికలాంగత్వం ఉన్నప్పటికీ తమకు కేవలం నాలుగు నుంచి 6000 మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని, 15000 పెన్షన్ అందజేయాలని కోరుతూ పలువురు విన్నవించారు. ఈ విషయాలపై స్పందించిన కలెక్టర్ శ్యాంప్రసాద్ జనవరి నెల మొదటి వారంలో జరిగే సదరన్ క్యాంప్ లో మీ వికలాంగత్వం చూపించి సర్టిఫికెట్ తెచ్చుకోవాలని, అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తాను సంబంధిత అధికారులకు పంపుతానన్నారు. పూర్తిస్థాయి వికలాంగత్వం ఉన్న వారిని గుర్తించి వారికి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని అక్కడే డి సి హెచ్ ఎస్ మధుసూదన్ ను కలెక్టర్ ఆదేశించారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్ మంజూరు చేసే అధికారం గత వారంలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇవ్వడంతో, కలెక్టర్ శ్యాం ప్రసాద్ సోమవారం స్వయంగా గ్రీవెన్స్ కు వచ్చిన వారి వద్దకు వెళ్లి వారి వివరాలను స్వీకరించారు. అర్హత ఉన్నవారికి పెన్షన్ తో పాటు మూడు చక్రాల సైకిల్స్ మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పివికెకే ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం రుద్రంపేట రోడ్డు పివికెకే ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) లో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జె.ఎన్.టి.యు. అనంతపురం గణిత శాస్త్ర విభాగానికి చెందిన ఆచార్యులు ప్రొఫెసర్ కె. జయలక్ష్మి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గణిత శాస్త్రం మానవ జీవనంలోనూ, ఆధునిక సాంకేతిక రంగాల్లోనూ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రాచీన భారతీయ గణిత విజ్ఞానం నుంచి నేటి డిజిటల్ యుగం వరకు గణిత శాస్త్రం ఎలా అభివృద్ధి చెందిందో వివరించి, విద్యార్థుల్లో తార్కిక ఆలోచన శక్తిని పెంపొందించుకునేలా ప్రోత్సహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు మాట్లాడుతూ.. గణిత శాస్త్రం ప్రతి ఇంజనీరింగ్ శాఖకు మూలాధారమని పేర్కొన్నారు. విద్యార్థులు గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకుంటే, భవిష్యత్తులో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోగలరని తెలిపారు. ఇలాంటి అకడమిక్ కార్యక్రమాలు విద్యార్థుల మేధో వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్ జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ గణిత శాస్త్రం కేవలం పాఠ్యాంశం మాత్రమే కాకుండా, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే శాస్త్రమని పేర్కొంటూ, విద్యార్థులు గణితాన్ని తమ విద్యా ప్రయాణంలో బలమైన పునాదిగా మలుచుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దీప్తి జోర్దాన, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ నరసప్ప, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పీఏబీఆర్ కుడి కెనాల్ ద్వారా 49 చెరువులకు నీరు నింపాలి

### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు
### - ధర్మవరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా బత్తలపల్లి తాడిమర్రి చెరువులకు నీరు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ తో సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా చేపట్టారు. ఆర్డీఓ మహేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్, తాడిమర్రి మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, ధర్మవరం పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి,తాడిమర్రి మండలం లో పీఏబీఆర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా 40 చెరువులకు నీరు నింపుతూ ఉండేవారు. అందులో మా బత్తలపల్లి నరిహార కుంట చెరువు ఆ జాబితాలో ఉందన్నారు. అయితే రెండు సంవత్సరాల నుంచి మా చెరువుకు పీఏబీఆర్ కుడికాలువ ద్వారా వచ్చే నీరు రావడం లేదనీ ఈ చెరువుకు నీరు వదలడం ద్వారా బత్తలపల్లి పట్టణంలో ఉన్న దాదాపు వేలాది కుటుంబాలకు తాగునీటి సమస్య తీరనుందన్నారు. ఇదే కాకుండా చెరువు దిగువ భాగంలో ఉన్న బత్తలపల్లి, గంటాపురం, నార్సింపల్లి, గుమ్మలకుంట, అగ్రహారం, జల్ల నారాయణ పల్లి, తాడిమర్రి, పుల్లపల్లి గ్రామాలకు చెందిన రైతుల వ్యవసాయ బోరు బావులలో భూగర్భ జలాలు పెరిగి సాగునీటి సమస్య కూడా లేకుండా పంటలు యధావిధిగా సాగు చేయడానికి వీలు కలుగుతుందన్నారు. ప్రస్తుతం బోరు బావులలో భూగర్భ జలాలు నీటిమట్టం తగ్గి సాగునీరు సమస్య కూడ ఏర్పడింది.బత్తలపల్లి, తాడిమర్రి మండల లో చెరువుకు నీరు నింపాలని మా మనవి. కావున వెంటనే చెరువుకు నీరు నింపాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు, ఎర్రం శెట్టి రమణ, శ్రీనివాసులు,చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, వెంకటస్వామి, వెంకటనారాయణ,యువజన సంఘం జిల్లా కార్యదర్శి సకల రాజా,పట్టణ నాయకులు, చెన్నంపల్లి శ్రీనివాసులు,శ్రీధర్, ఆదినారాయణ,వేణుగోపాల్, తాజుద్దీన్, లక్ష్మి నారాయణ, మసూద్,మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజుకు దళిత నాయకుల ఘన సన్మానం..



మడకశిర రూరల్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధిష్టానం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా మడకశిర మండలం గౌడనహళ్లి పంచాయితీ జమ్మానిపల్లి గ్రామంలోని దళిత నాయకులు ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు మడకశిర తాలూకా ఎస్సీ సెల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెదేపా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఎమ్మెస్ రాజును అనంతపురం పట్టణంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెల్ అధ్యక్షులు డాక్టర్ కొంకల్లు కృష్ణమూర్తి మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు రంగనాథ్ ఉగ్ర నరసింహ నరహరి కన్వర్ కన్వీనర్ మురళిబాబు ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు మారుతి దళిత నాయకులు తిప్పన నరసింహప్ప నరేష్ బాబు గంగాధర్ సుబ్రహ్మణ్యం అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ ఉన్నత పాఠశాలలో సోమ వారం శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ 1887వ సంవత్సరం డిసెంబర్ 22న తమిళనాడులోని ఈ రోడ్డులోని ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఈయన ఒక అసాధారణ మేధావి. గణిత శాస్త్రంలో సంఖ్య సిద్ధాంతం, గణిత విశ్లేషణలో అనంత శ్రేణులలో గొప్ప కృషి చేశారు. తన అద్భుతమైన సిద్ధాంతాలను ఇంగ్లాండులోని క్రేమ్ బ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఉన్న ప్రొఫెసర్ హార్డిక్ కు ఉత్తరాల ద్వారా పంపి గుర్తింపు పొందారు. చిన్నవయసులోనే వేలాది గణిత సూత్రాలను రూపొందించి గణిత ప్రపంచంలోనే చిరస్థాయిగా నిలిచారన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు గణితానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునే విధంగా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె మహేష్, ప్రధానోపా ధ్యాయులు మల్లిఖార్జున, రాజశేఖర్ రెడ్డి,రవీంద్రారెడ్డి, వెంకటరమణారెడ్డి, ప్రేమ్ కుమార్, మన్సూర్ అలీ, అబ్దుల్ అజీజ్, మహమ్మద్ అలీ, సంపత్ నాయక్, రెడ్డి రాణి, శివకామేశ్వరి, నాగరత్నమ్మ, సుజాత, లీలావతి, కళ్యాణి, ఆయిషా, అశ్వని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న గణిత నమూనా



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు సోమవారం గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన గణి తానికి సంబంధించి నమూనాలను విద్యార్థులు ఉపాధ్యాయులు ముందు ప్రవేశ పెట్టారు. గణితంలో పట్టు సాధించే విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని పాఠశాల కరస్పాండెంట్ పిట్టా శివ శంకర్ రెడ్డి విద్యార్థులతో ముచ్చటించి అభినందించారు. విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలు ఆకట్టుకున్నాయి. అందులో భాగంగా ప్రాథమిక విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలు బాగా తయారు చేశారని ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులను ప్రశంసించారు. ప్రతి విద్యార్థి గణితం లో పట్టు సాధిస్తే, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభ్యర్థి అధ్యాపక బృందం పాల్గొన్నారు.22ఎంటీ 15- జూష్షశీశీ

## ప్రాణాలకంటే కర్తవ్యం గొప్పది !! సీఐ శ్రీకాంత్ యాదవ్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.

**అనంతపురం నగరంలో నేరం ఎదురుగా నిలబడితే వెనకడుగు వేయని పోలీస్ అధికారి ఎవరు అంటే ముందుగా గుర్తుకు వచ్చేది సీఐ శ్రీకాంత్ యాదవ్.**



విధి నిర్వహణలో తన ప్రాణాలకే ప్రమాదం ఉన్నా చట్ట పరిరక్షణలో ఎప్పుడూ రాజీ పడని అధికారి ఆయన.ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘటన ఇందుకు సజీవ ఉదాహరణ. మద్యం, గంజాయి మత్తులో ఉన్న నిందితుడు కత్తితో మారణహోమానికి పాల్పడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాడు. పోలీసులు వచ్చారని తెలిసిన వెంటనే లొంగిపోవాల్సిన నిందితుడు చట్టానికి ఎదురు తిరిగి కత్తితో పోలీసులపై దాడికి తెగబడ్డాడు.అలాంటి ప్రమాదకర పరిస్థితుల్లోనూ సీఐ శ్రీకాంత్ యాదవ్ వెనకడుగు వేయలేదు.
నిందితుడిని బతికించడమే కాదు.. ప్రజలను కాపాడటం నా బాధ్యత,,అన్న ధోరణితో ఆయన సంఘటనా స్థలంలోనే నిలబడి పరిస్థితిని ఎదుర్కొన్నారు.
హెచ్చరికలు పట్టించుకోకుండా కత్తితో దాడి చేయడంతో, చివరి మార్గంగా కాల్పులు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.
ఈ ఘటనలో సీఐ శ్రీకాంత్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. అయినా ఆయన ముఖంలో భయం కనిపించలేదు.ఎందుకంటే ఆయనకు తెలుసు, విధి నిర్వహణలో గాయం ఒక గుర్తు, పారిపోవడం అపజయం.

**ఇది ఒక్క సంఘటన కాదు.**

గతంలో వన్ టౌన్ పరిధిలో అధిక వడ్డీల పేరుతో పేదల రక్తాన్ని పీలుస్తున్న గ్యాంగ్‌పై ఉక్కుపాదం మోపి బాధితులకు విముక్తి కల్పించారు. ఆసుపత్రిపై దాడి చేసిన వారిపై ఎంతటి రాజకీయ ఒత్తిడులు వచ్చినా తలవంచకుండా కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.
శ్రీకాంత్ యాదవ్ పనిచేసే ప్రతి స్టేషన్‌లో ఒకే మాట వినిపిస్తుంది,
"చట్టానికి అతీతంగా ఎవ్వరూ ఉండరు."
ప్రస్తుత సమాజంలో చట్టం అంటే భయం కాదు, న్యాయం అనే భావనను ప్రజల్లో నాటుతున్న అధికారి సీఐ శ్రీకాంత్.
పోలీస్ యూనిఫాం అంటే అధికారానికి కాదు%శ్రీ% బాధ్యతకు ప్రతీక అని నిరూపిస్తున్నారు.
ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించే ఇలాంటి అధికారులే సమాజానికి భద్రత!
న్యాయవ్యవస్థకు బలం!
**యువతకు స్ఫూర్తి..** ఈ రోజుల్లో అవసరం , ఇలాంటి నిజమైన పోలీస్ అధికారుల కథలు. ఎందుకంటే సమాజం ప్రశాంతంగా నిద్రపోతుంటే, ఒక శ్రీకాంత్ మాత్రం చట్టం కోసం మేల్కొని ఉంటాడు.

## ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని రైతులు రబీపంటకు ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ తెలిపారు .2025- 26 సంవత్సరానికి సంబం ధించి పంట నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా మండలం లోని ఎద్దుల వాండ్లపల్లిసాగు చేసిన లో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన రైతుల సాగు చేసిన పంటలపై బీడిపీడ లపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా తాము వేసిన పంటలు సంబంధిత రైతు సేవా కేంద్రం అధికారులను సంప్రదించి ఈ పంట నమోదు చేసుకోవాలని కోరారు.

## జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ ద్వారా సమర్పించాలి: జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్




పుట్టపర్తి. మేజర్ న్యూస్:- పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులు తమ జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలను 2026 జనవరి 1 నుంచి ఫిబ్రవరి లోగా జీవన ప్రమాణ్ వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా సమర్పించాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారులు తమ జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలను జీవన్ ప్రమాణ్ పోర్టల్ లేదా పింఛనర్ల వ్యక్తిగత సీఎఫ్ఎంఎస్ లాగిన్ లేదా ఏదైనా ఖజానా శాఖ కార్యాలయంలో సమర్పించవచ్చని సూచించారు. ఆధార్, మొబైల్, పీపీవో, బ్యాంకు ఖాతా నంబర్లు సరిచూసుకోవాలన్నారు. ఫిబ్రవరిలో సమర్పించక పోతే ఏప్రిల్ ఒకటో తేదీన ఇచ్చే మార్చి నెల పింఛను నిలిపివేస్తారన్నారు. ఖజానా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉంచారని కలెక్టర్ పేర్కొన్నారు.

## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా బోయ గోపాల్..

**నియామక పత్రాన్ని అందజేసిన బిజెపి అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్..**

కూడేరు మేజర్ న్యూస్:- కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బోయ గోపాల్, కు బిజెపి పార్టీ కి చెందిన కిసాన్ మోర్చా అనంతపురం జిల్లా కార్యదర్శిగా సోమవారం ఎన్నిక చేసినట్లు కొర్రకోడు బోయ గోపాల్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నన్ను బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు,బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ తిమ్మారెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దామోదర్ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన పై నమ్మకం ఉంచి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని.బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ గారికి మరియు కిసాన్ మోర్చా రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు, జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా రైతాంగ సమస్యల కోసం, బిజెపి పార్టీ గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తానని. రైతు సమస్యలపై ప్రతి విషయాన్ని మండల జిల్లా నాయకులతో కలిసి పోరాటం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నా నియమకానికి సహకరించిన మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ కిసాన్ మోర్చా బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దామోదర్ తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.




## హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమప్ప



పరిగి మేజర్ న్యూస్: అమరావతి లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో బీసీ శాఖ రాష్ట్ర మంత్రి సవితమ్మ గారిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమప్ప. పరిగి మండలనికి చెందిన ప్రజలకోసం నిత్యం ప్రజాసేవ చేసే నాయకునికి అవకాశం కల్పించిన సవితమ్మ గారికి మండలవ్యాప్తంగా ప్రజలు ధన్యవాదములు తెలిపారు ఆదేవిధ%శీ%గా మంత్రిని తెలుగు యువత జిల్లా కార్యదర్శి డి.ఎన్ ప్రవీణ్ రెడ్డి పరిగి లక్ష్మణరావు స్వామి , తెలుగు యువత వంశీ కలిశారు.

## శ్రీకంఠపురంలో కాలువల నిర్మాణానికి భూమి పూజ



హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణం లోని శ్రీకంఠపురం (పులమతి రోడ్డు) నందు క్రొత్తగా కాలువల నిర్మాణానికి సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య ,బాలాజీ ల చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువలు లేక డ్రైనేజ్ నీళ్లు రోడ్లపైకి వచ్చి, ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని, చాలా సంవత్సరాలు గా కాలువలు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇక ముందు ఎలాంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ హిందూపురం అభివృద్ధి కోసం 92.50 కోట్లు విడుదల చేశారు. త్వరలోనే హిందూపురం అభివృద్ధి దిశగా వెళ్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంజుల, దుర్గా నాని, అంజి, సాగునీటి అధ్యక్షులు వెంకటేష్, మురళి దేశాయ్, శివ, తిమ్మరాజు, ప్రసాద్, టైలర్ గంగాధర్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## పీఎం సూర్య ఘర్ కింద జిల్లాలో 5 మోడల్ సోలార్ గ్రామాలు ఎంపిక

### ఎంపికైన మోడల్ సోలార్ గ్రామాల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేపట్టాలి..

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** పీఎం సూర్య ఘర్ కింద జిల్లాలో 5 మోడల్ సోలార్ గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని, ఎంపికైన మోడల్ సోలార్ గ్రామాల్లో రేపటి నుంచి సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై జిల్లా స్థాయి సమావేశం (డి.ఎల్.సి) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ కన్వీనర్ గా, సభ్యులుగా జెడ్పి సిఈఓ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి, డిపిఓ, డీఆర్డీఏ పిడి, నెడ్ క్యాప్ జోనల్ మేనేజర్, ఎల్డిఎంలు పీఎం సూర్య ఘర్ పథకం అమలు కోసం కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది. అనంతపురము జిల్లాలో మోడల్ సోలార్ గ్రామాలుగా రాప్తాడు, నార్పల, యాడికి, ఉరవకొండ, కంబదూరు ఎంపిక చేయడం జరిగింది. మోడల్ సోలార్ గ్రామాలులో గ్రామానికి అవసరమైన మొత్తం విద్యుత్ అవసరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా పూర్తిగా తీర్చబడతాయి. 5000 కంటే ఎక్కువ జనాభా కలిగి ఉండి ఎంపిక చేసిన గ్రామాలలో 6 నెలల కాలంలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు పరస్పరం పోటీ పడాలని, పోటీ విజయవంతంగా పూర్తయిన అనంతరం మోడల్ గ్రామానికి రూ.1 కోటి కేంద్ర ఆర్థిక సహాయం, ప్రోత్సాహకంను భారత ప్రభుత్వము %-% నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ విడుదల చేస్తుంది. ఇందుకు సంబంధించి సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ఆయా గ్రామాల్లో మొబిలైజేషన్ కార్యక్రమం నిర్వహించాలని, సంబంధిత గ్రామ పంచాయతీలు / సహకార సంఘాలు / స్వయం సహాయక సంఘాలు (%హాఎ+%), ప్రజలను చైతన్యపరచాలని, గ్రామంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని గరిష్ట స్థాయికి తీసుకెళ్లేందుకు భాగస్వాములు అవ్వాలన్నారు. ఈ క్రమంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన స్వీకరణను ప్రోత్సహించడం ద్వారా గ్రామంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని విస్తరించేందుకు కృషి చేయాలన్నారు. ఎంపిక చేసిన మోడల్ సోలార్ గ్రామాల్లో మెటీరియల్ సరఫరా ప్రధాన సమస్యని, ఇందులో సమస్య లేకుండా చూడాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు విషయమై ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయాలని, ప్రతివారం పీఎం సూర్య ఘర్ పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించండి

**కంబదూరు మేజర్ న్యూస్:-** మండలం లోని , ఓబగానపల్లి గ్రామం నుండి జెక్కిరెడ్డిపల్లి ,కొత్తపల్లి గ్రామాల మీదుగా మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో , స్థానిక తహసీల్దార్ బాలకిషన్ కు వినతిపత్రాన్ని సమర్పించారు . ఈ విషయమై గతంలో అనేక మార్లు రాత పూర్వకంగా విన్నవించుకున్నపట్టికీ , ఇంతవరకు సమస్య పరిష్కారానికి నోచుకోలేదని వారు ఆ అధికారితో మొరపెట్టుకున్నారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,దివ్యాంగులు,మహిళలు, వృద్ధులు,రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కనుక ప్రజావసరాల దృష్ట్యా ,సమస్య పరిష్కారానికోసం, సంబంధిత అధికారులకు సిఫారస్ చేసి ,న్యాయం చేయాలని ఆ గ్రామాల ప్రజలు కోరారు.అదేవిధంగా గుంతలమయమైన రోడ్లకు మరమ్మత్తు పనులు చేసి ,ప్రయాణానికి సుగమంగా ఉండుటకు తగు చర్యలు తీసుకోవాలని వారు విన్నవించుకున్న వినతిపత్రం లో కోరారు. ఓబగానపల్లి ముత్యాలప్ప,జెక్కిరెడ్డిపల్లి నాగభూషణ, మహాలింగ తదితరులు వినతిపత్రాన్ని సమర్పించినవారిలో ఉన్నారు .



### ఉపాధిహామీ పథకానికి

## పేరు మార్చొద్దు

### డిమాండ్ చేసిన సీపీఐ నాయకులు

### ఈఓపీఆర్డీకి వినతి పత్రం అందజేత

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి పేరు మార్చొద్దని సీపీఐ నాయకులు సోమవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓపీఆర్డీ మురళీ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ వలసలు నివారించి, కరువును తరిమికొట్టాలనే సదుద్దేశ్యంతో 2005 అక్టోబర్ 2వ తేదీన అనంతపురం జిల్లాలో అప్పటి కాంగ్రెస్ ప్రధాని మన్మోహన్ సింగ్ ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించారన్నారు. అప్పటి నుండి ఈ కార్యక్రమం ద్వారా కూలీలకు పనులు కల్పిస్తూ వ్యవసాయకూలీలు, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారికి ఉపాధి కల్పిస్తూ, ఆర్థిక భరోసా కల్పించారన్నారు. అయితే ఉపాధి హామీ చట్టాన్ని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ నాయకులు




ఉపాధి హామీ పేరును" వికసిత్ గ్రామీణ రోజ్ గార్ అభిజిత్ మిషన్"గా పేరు మార్చడం సరికాదన్నారు. పథకం పేరు మార్పుతో మహాత్మాగాంధీని అవమాన పరిస్తే సహించేది లేదని, పేరును మార్చే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉపాధీ కూలీలతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి రవి, సీపీఐ నాయకులు దుర్గన్న, కుమార్, నాగయ్య, రుద్ర తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి కిసాన్ మోర్చా

## జిల్లా సెక్రటరీగా గొర్ల సుధీర్ రెడ్డి

**రాప్తాడు మేజర్ న్యూస్** : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అనంతపురం జిల్లా సెక్రటరీగా గొర్ల సుధీర్ రెడ్డి సోమవారం నియమతులయ్యారు . ఈ సందర్భంగా జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ , కిసాన్ మోర్చా స్టేట్ ప్రెసిడెంట్ చిగురుపాటి కుమారస్వామి , కపాడం దామోదర్ ,అశోక్ రెడ్డి తదితర బిజెపి నాయకుల ఆధ్వర్యంలో రాప్తాడు మండలంలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన గొర్ల సుధీర్ రెడ్డిని జిల్లా సెక్రటరీగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు అదేవిధంగా గొర్ల సుధీర్ రెడ్డి గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు ఆయన కృషికి ఫలితంగా పార్టీ అధిష్టానం జిల్లా సెక్రటరీగా ఎన్నుకుందని ఈ సందర్భంగా గొర్ల సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని




తెలిపారు అనంతరం నూతనంగా మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గొర్ల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన బిజెపి జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని మరింత బాధ్యతగా బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

### భాష్యంలో ఘనంగా

## మ్యాథ్స్ డే వేడుకలు


**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని భాష్యం పాఠశాలలో ఘనంగా మ్యాథ్స్ డే వేడుకలు జరిగాయి. భాష్యం విద్యా సంస్థలు చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, జెడ్ ఈ వో రవివర్మ, ఆదేశాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గణిత కార్యక్రమాలు, పోటీలు, సెమినార్లు నిర్వహించారు. విద్యార్థులు గణిత రహస్యాలను అర్థం చేసుకునేలా వివిధ కార్యక్రమాలు జరిపారు. మ్యాథ్స్ పజిల్స్, క్విజ్‌లు, మాడల్ తయారీ పోటీలలో మంచి ప్రతిస్పందన లభించింది. ముఖ్య అతిథిగా వచ్చిన వైస్ చైర్మన్ బలరామిరెడ్డి మాట్లాడుతూ, "గణితం జీవితంలో అవసరమైన సాధనం. విద్యార్థులు దీన్ని ప్రేమించాలి" అని



అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆసక్తిని పెంచుతాయి. భవిష్యత్తులో వారు గణితంలో రాణిస్తారు" అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో గణిత పట్ల ఆసక్తి మరింత పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. వైస్ చైర్మన్ బలరామరెడ్డిని ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో హెచ్ ఎం దీపిక, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## " ఆకర్షిస్తున్న గుంతకల్లు డి ఆర్ ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టీమ్ ఇంజన్..."

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డి ఆర్ ఎం కార్యాలయం ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేసిన స్టీమ్ ఇంజన్ చూపరులను విశేషంగా ఆకర్షిస్తోంది. తమ తమ అవసరాల నిమిత్తం డి ఆర్ ఎం కార్యాలయానికి విచ్చేసే వారు ఈ స్టీమ్ ఇంజన్ ను చూస్తూ తన్మయం చెందుతున్నారు. ఔత్సాహికులు అయిన ప్రస్తుత డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా తన ఛాంబర్ ఎదుట ఖాళీగా ఉన్న స్థలంలో డివిజన్ కు సంబంధించిన మధుర జ్ఞాపక చిహ్నంగా స్టీమ్ రైలు ఇంజన్ ను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. ఈవిషయాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు తెలపడంతో వారు స్థానిక డీజిల్/విద్యుత్ లోకో షెడ్ డెవలప్మెంట్ సెక్షన్ జనరల్ విభాగం సీనియర్ సెక్షన్ ఇంజనీర్ మహబూబ్ బాషాను ఆదేశించడం తో ఆయన తన స్వీయ పర్యవేక్షణలో స్టీమ్ ఇంజన్ ల నిర్వహణ విభాగంలో పనిచేసిన విశేష అనుభవంగల మంచి స్కిల్డ్ ఆర్టిజాన్ ల బృందం సహాయంతో స్టీమ్ ఇంజన్ ను రూపొందించి సోమవారం డి ఆర్ ఎం కార్యాలయం ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేసిన వేదికపై అమర్చారు. డి ఆర్ ఎం కార్యాలయానికి విచ్చేసే ఔత్సాహికులకు కొత్తగా ఏర్పాటు చేసిన స్టీమ్ ఇంజన్ విశేషంగా ఆకర్షిస్తోంది.




## సీఐ శ్రీకాంత్ యాదవ్‌పై దాడి..

### ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఖండన

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారిపై ఈ తరహా దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని, రాష్ట్రంలో మాదకద్రవ్యాల ప్రభావం ఎంత ప్రమాదకర స్థాయికి చేరిందో ఈ ఘటన స్పష్టంగా వెల్లడిస్తోందని ఆయన పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తున్న మాఫియాలపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. అలాగే మాదకద్రవ్యాల నిర్మూలనకు సమగ్ర కార్యాచరణ రూపొందించి కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యువత భవిష్యత్తును కాపాడటంతో పాటు సమాజ భద్రతను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంటూ, మత్తు పదార్థాల వ్యతిరేకంగా ప్రభావవంతమైన చర్యలు చేపట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గండాల సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు.



## వార్డు కమిటీ సభ్యుల జాబితాను వైసీపీ ఇంచార్జ్ దీపికకు అందజేత...



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: హిందూపురం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ టి యన్ దీపిక వేణు రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి ఏడవ వార్డు కమిటీ సభ్యుల లిస్టును అందించిన వార్డు ఇంచార్జ్ అయూబ్ బేగ్, నాయకులు నయాజ్, జఫ్రుల్లా, హిదాయతుల్లా, షేక్ కైఫ్ ఈ సందర్భంగా వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గణితమే ప్రధానం




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి అధ్యక్షతన మాథెమాటిక్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ హాజరై మాట్లాడుతూ.. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటారని అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని గణిత శాస్త్రం లేకుండా ఈనాడు ప్రపంచం ఏ రంగాలలోను ముందంజ చేయబడదని, దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుంది, శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎక్కడ ఏ పరిశోధనలకు గణితమే ప్రాతినిధ్యం వహిస్తున్నదని గణితం కృత్రిమ మేధ ( ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) బిగ్ డేటా, మెషిన్ లెర్నింగ్, సైబర్ భద్రత, క్రిప్టోగ్రఫీ వంటి వివిధ రంగాలలో కొత్త పరిశోధనలకు, సమస్యల పరిస్కరానికి గణితమే ప్రధానం. గణితముతో సమస్యలను అధిగమించి, పరిష్కరించి అన్ని సాంకేతిక రంగాలలో వినూత్న మార్పులు శాస్త్రజ్ఞులు తేవటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో శ్రీనాథ్, మాథెమాటిక్స్ విభాగం అధ్యాపకులు సి.రవికుమార్,నరేష్ కుమార్,గురుప్రసాద్,శివతేజ,నాజ్మాబేగం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్ట మార్పును వెనక్కు తీసుకోవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మార్పును కేంద్రంలోని ఎండి ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కేశవరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు సొంత గ్రామాలలోని ఉపాధి కల్పించేందుకు పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని.. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం పథకాన్ని పేరు మార్చి సడలింపులు చేసి .. పూర్తిగా పథకాన్ని నిర్వీర్యం చేసి వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించేలా చేస్తోందని మండిపడ్డారు. వెంటనే పేరు మార్పును వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉప ప్రధాన కార్యదర్శి డి పెద్దయ్య, ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యతగా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి..

### వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** ప్రతి రోజు 50 వేల మంది కూలీలు ఉపాధి పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఉపాధి హామీ పథకం, ఎపిఎంఐపి, హౌసింగ్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, ఎస్డీసీలు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద రోజు 28 వేల మంది కూలీలు పనులకు వస్తున్నారని, దానిని మరింత పెంచి 50 వేల మంది కూలీలు పనులకు వచ్చేలా చూడాలన్నారు. మంజూరులు తీసుకున్న హార్టికల్చర్ ప్లాంటేషన్, అవెన్యూ, బండ్, ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ ను లక్ష్యం మేరకు పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్లకు సంబంధించి ఇంతకుముందు పూర్తయిన వాటిలో వచ్చేనెల మూడవ శనివారంలోపు మెయింటెనెన్స్ కోసం రీఓపెన్ చేయించాలని, వాటిలో పూడిక తీయించాలన్నారు. ఆర్ఓఆర్ కేసులను ఆర్డీఓల స్థాయిలోనే పరిష్కరించాలని, కేసులు పెండింగ్ ఉన్నాయని కలెక్టరేట్ కి రాకూడదని, వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పెండింగ్ ఉన్న ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి ఓఆర్సిఎంఎస్ లో 15 రోజులలోపు నమోదయి ఉండాలన్నారు. గ్రామస్థాయిలో వీఆర్వోలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, వారు అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై దృష్టి పెట్టాలన్నారు. అర్జీలను ఆధారాలతో పరిష్కరించాలని, ఊరికే క్లోజ్ చేయడానికి వీలులేదని, అలా ఎవరైనా పరిష్కరించినట్లు తేలితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీల పరిష్కారంపై సోమవారం నుంచి శుక్రవారం వరకు పరిశీలించాలని, అందులో లోపాలు ఉంటే తగిన చర్యలు చేపట్టాలన్నారు. పిజిఆర్ఎస్ కి సంబంధించి కొన్నింటికి ఎండార్స్మెంట్ ను చేతితో రాసి ఇస్తున్నారని, చేతితో రాసి ఇచ్చిన ఎటువంటి ఎండార్స్మెంట్ ఒప్పుకోమని, అలాంటివి దొరికితే వారిపై చర్యలు చేపడతామన్నారు. క్షేత్రస్థాయి అధికారులు వారి పరిధిలో లేని కేసులు పైఅధికారికి పంపించామని చెప్పి పరిష్కారం చేస్తున్నారని, అలా క్లోజ్ చేసిన కేసులకు సంబంధించి ఈ ఆఫీస్ ఫైల్ నెంబర్ ఎండార్స్మెంట్లో రాయాలన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అధికారులందరూ ఈ ఆఫీస్ కు మారాలని ఆదేశాలు ఇచ్చారని, ఏ ఫైల్ ని కూడా ఫిజికల్ గా పంపడానికి వీలులేదని, తహసీల్దారులు, ఆర్డీవోలు నుంచి ఫిజికల్ ఫైల్ పంపించరాదన్నారు. కలెక్టరేట్ లో కూడా ఏ ఫిజికల్ ఫైల్ తీసుకోవడానికి వీలు లేదని, 100 శాతం ఈ ఆఫీస్ కు అందరూ మారాలన్నారు. ఈ ఆఫీసుకు సంబంధించి ప్రతిరోజు ఒక గంట సమయం ఎన్ఐసి నుంచి శిక్షణ ఇవ్వాలని, ఇది అన్ని శాఖల అధికారులు ఉపయోగపడుతుందన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలు పెండింగ్ ఉండడానికి వీలులేదన్నారు.

## ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టం నిర్వీర్యం తగదు

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో అధికారుల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ బాధితులకు పరిహారం అందజేయడంలో జిల్లా యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని ఆరోపించారు. బాధితులకు భరోసా కల్పించడం కోసం కోర్టు ఖర్చుల నిమిత్తం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ చార్జిషట్ వెంటనే పరిహారం అందజేయాల్సి ఉండగా జిల్లా యంత్రాంగం పరిహారం అందజేయడం లో తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తూ బాధితుల ని తీవ్ర మనోవేదనకు గురయ్యే విధంగా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.జిల్లా యంత్రాంగం దళితుల ధనమాన ప్రాణాలకు రక్షణగా ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని బాధితుల పక్షాన వెన్నుదన్నుగా ఉండాల్సిన ఈ చట్టాన్ని ఉద్దేశపూర్వకంగా నీరు గారుస్తూ వారికి ఇవ్వాల్సిన పరిహారాన్ని సకాలంలో అందజేయకుండా వాళ్ల ఆత్మ సైర్యాన్ని దెబ్బతీసే విధంగా పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరును బాధితుల పక్షాన ఆయన తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా బేషరతుగా పెండింగ్ లో ఉన్న అట్రాసిటీ చట్ట బాధితులకు పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ (ఎం ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కే పి నారాయణస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న పెద్దన్న, ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మద్దుల చెరువు మల్లి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, నాగభూషణ ,పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## సాదా బైనామా గ్రామసభ భూ సమస్య పరిష్కారం కోసమే

### -తహసిల్దార్ లక్ష్మీనరసింహం



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 22:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాదా బైనామా (రిజిస్టర్ కాని) వ్యవసాయ భూముల క్రమబద్ధీకరణ గడువును డిసెంబర్ 31, 2027 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన విషయం తెలిసిందే, ఇందులో భాగంగా మండల పరిధిలోని నిద్ర గట్ట శ్రీ ఆంజనేయం స్వామి దేవస్థానం ప్రాంగణం నందు స్థానిక తహసిల్దార్ లక్ష్మీనరసింహం నేతృత్వంలో సాదా బైనామా గ్రామసభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడు అర్జీలు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాజీ సర్పంచ్ హనుమంతరాయ, డీలర్ మంజునాథ్ లు తోటి రైతులతో కలిసి హాజరయ్యారు. పరి మాట్లాడుతూ సాదా బైనామా ద్వారా 2024 జూన్ 15 లోపు కొనుగోలు చేసిన చిన్న, సన్నకారు రైతులు తమ భూమిని రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. అలానే స్టాంప్ డ్యూటీలో మినహాయింపులు లభించనున్నాయి. ఇది రైతులకు పెద్ద ఊరటనిచ్చే అంశమన్నారు. మరియు తాసిల్దార్ లక్ష్మీ నరసింహమ్ మాట్లాడుతూ సాదా బైనామా దరఖాస్తు గడువును 2027 డిసెంబర్ 31 వరకు పొడిగించడం జరిగిందని, చిన్న, సన్నకారు రైతులు (చిన్న, సన్నకారు కౌలుదారులు), గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములు కొన్నవారు మాత్రమే అర్హులన్నారు. గతంలో 2024 జూన్ 15 వరకు కొనుగోలు చేసిన భూములకు మాత్రమే అవకాశం ఉండేది. దీనివల్ల ప్రయోజనాలు రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీలో మినహాయింపులు లభిస్తాయని తెలిపారు. కొన్ని సాదా బైనామా లబ్ధి పొందాలంటే అర్హతలు కూడా ఉన్నాయని అవి ఆదాయపు పన్ను చెల్లించని వారు, నాలుగు చక్రాల వాహనం లేనివారు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకు ?10,000 లోపు ఆదాయం ఉన్నవారు వంటి షరతులు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ విల్సెంట్ ఫాల్, పంచాయతీ కార్యదర్శి ఈరన్న, రెవిన్యూ కార్యదర్శి రవికుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ జగదీష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు అలుగుండే గౌడు, స్థానిక రైతులు అలానే గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం చాలా దుర్మార్గం

### ఎన్. లోకేష్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డి. హీరేహోల్ మండల తాసిల్దార్ మరియు ఎంపీడీవో ఉపాధి హామీ సమస్యలపై వినతి సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్ .లోకేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విజి రామ్ జి పేరుతో తెచ్చిన కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి. పాత చట్టాన్ని పునరుద్ధరించాలి దాన్ని మరింత బలోపేతం చేయాలి ఉపాధి హామీ పథకం 2లోక్షల వేల కోట్లు బడ్జెట్ నిధులు కేటాయించాలి. ఉపాధి హామీ పనులు వెంటనే గ్రామాలలో వలసలు పోకుండా అందరికీ పనులు కల్పిస్తూ సంవత్సరంలో 200 రోజులు పరిధిలో కల్పిస్తూ రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలి. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే కూలీల ఖాతాలకు జమ చేయాలని. సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఎం .మల్లికార్జున నాగరాజు నాగేష్ ,రాజు ,గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మాణం చేయబోతున్న రాయికి పూజలు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో నూతనంగా రాతితో పునః నిర్మాణము కాబోతున్న విమాన గోపురం, గర్భాలయము, అర్థ మండపము, ముఖ మండపము నిర్మాణం కొరకు, వచ్చిన రాయికి ఆలయ అధికారులు, అర్చకులు సోమవారం ఘనంగా పూజలు చేసి తమిళనాడు నుండి వచ్చిన శిల్పులచే నిర్మాణ పనులు శాస్త్రోక్తముగా ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజు, అనువంశిక ధర్మకర్త కే సుగుణమ్మ, ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు, వేద పండితులు, అర్చకులు స్థపతి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## కేకతి గ్రామం లో ఇంటింటి పల్స్ పోలియో కార్యక్రమంలో పర్యవేక్షించిన :వైద్య అధికారి డాక్టర్ మంజువాణి



గుడిబండ మేజర్ న్యూస్ :- మండలంలోని ఇంటింటి పల్స్ పోలియో కార్యక్రమం లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మంజువాణి మండలంలోని కేకతి గ్రామాన్ని సందర్శించారు ఇంట్లో ఉన్న అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల చిన్న పిల్లల కు వేయించాలని ఇంటి పెద్దలకు గ్రామ పెద్దలకు తెలియజేశారు.

మానవత్వం చాటుకున్న వారధి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

## ముగిసిన 3వ రాష్ట్ర స్థాయి గోల్ షార్ట్ బాల్ పోటీలు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : మూడవ రాష్ట్రస్థాయి గోల్ షాట్ బాల్ సబ్ జూనియర్ బాలురు, బాలికల పోటీలు సోమవారంతో ముగిసాయి. గుంతకల్ పట్టణంలోని మాంటోసోరీ పాఠశాలలో జరిగినటువంటి రాష్ట్ర స్థాయి పోటీలలో వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో బాలుర విభాగం నుండి మొదటి స్థానంలో కడప ,రెండవ స్థానం లో అనంతపురం, మూడవ స్థానం లో శ్రీ సత్య సాయి ,బాలికలా విభాగం లో 1%ర్% అనంతపురం, రెండవ స్థానం విశాఖపట్నం, ముదవ స్థానం చిత్తూరు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాంటోసోరీ పాఠశాల డైరెక్టర్లు నాగార్జున, అనిల్, వంశీ కృష్ణ, ఇండియ జనరల్ సెక్రెటరీ రాజేంద్రనాథ్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎం. మనోహర్ రెడ్డి, చిత్తూరు జిల్లా కార్యదర్శి వి.మురళి, కర్నూలు జిల్లా కార్యదర్శి నరేష్, రాష్ట్ర టోర్నమెంట్ డైరెక్టర్ ఎన్.రామాంజినేయులు రెడ్డి, అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ వంశీ కృష్ణ, వివిధ జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. విజేతులుగా నిలిచిన జట్లకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేసారు.

## సఖి సురక్ష ఉచిత శిబిరం



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని మున్సి పల్ కార్యాలయంలో సోమవారం మెప్మా మహిళా సంఘాల సభ్యులకు ఆరోగ్య పరీక్షలు చేయు "సఖి సురక్ష" ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేయగా, మున్సిపల్ చైర్ పర్సన్ కె ఎస్ దిల్షాదున్నిసా బహ వుద్దిన్ ప్రారంభిం చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనతో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో మెప్మా మహిళా గ్రూప్ సభ్యులకు "సఖి సురక్ష" కార్యక్రమం లో భాగంగా మహిళా గ్రూప్ సభ్యులు 30 సంవత్సరాలు పైబడిన వారు అనారోగ్యం పాలు కాకూడదని, వారు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందనే ఆలోచనతో వారికి ఉచితంగా 5 లక్షల రూపాయల వరకు వారి ఆరోగ్యం రక్షించే కార్యక్రమంలో భాగంగా ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపా లిటీలో మెప్మా మహిళా గ్రూపు సభ్యులకు, సఖి సురక్ష ఆరోగ్య చికిత్స శిబిరాన్ని ప్రారంభించగా విశేష స్పందన లభించింది. వందలాది మంది మహిళలు తమ ఆరోగ్య పరీక్షలను నిర్వహించు కోవడం జరిగింది. పరీక్షల అనంతరం వ్యాధి నిర్ధారణ చేసి తగిన చికిత్సల కోసం పేరుగాంచిన ఆసుపత్రులకు సిఫార్సు చేసి వారి ఆరోగ్యం కోసం రూ. 5 లక్షల వరకు రాష్ట్ర ప్రభుత్వ మే ఖర్చు చేస్తుందని, కావున మహిళా గ్రూప్ సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సి ఎ ఇస్మాయిల్, బండారు మురళి, ఉట్టి ఓం ప్రకాష్, బొబ్బిలి రవి, పాశం రమణా నాయుడు, కదిరి మున్సిపల్ మెప్మా టిఎంసి శివ కుమార్, సి ఓ లు గిరి, కృష్ణ మూర్తి, మురళి, ఆంజనేయులు,మెప్మా సంఘ నాయకులు నీరజ, ఉమాదేవి, ఫరీదా, మహిళా ఆర్పీలు, గ్రూపు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పేరు మార్పు వల్ల

## కూలీలకు ఏమి లాభం?



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క పేరు మార్పు వల్ల కూలీలకు ఏమి లాభమని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు అన్నారు. గుంతకల్ పట్టణంలోనే డెమోక్రసీ నాయకులు సోమవారం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు పరచి దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవికా మిషన్ గ్రామీణ్, జీ రామ్ జీ స్కీం చట్టముగా మార్చేసింది దీనివలన ఏమి లాభమని అన్నారు. జీఎన్ఆర్ఈజీఎస్ ను పూర్తిగా నిర్వీర్యం చేసేసి గ్రామీణ వ్యవసాయ కూలీలకు, చిన్న సన్నకారు రైతుల ఉపాధిని దెబ్బతీయడం జరుగుతుందని మండిపడ్డారు. ఇప్పటివరకు ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ స్కీం లో సంవత్సరంలో 100 రోజులు కూలీలకు పని కల్పించడం, కేంద్ర ప్రభుత్వమే కూలీలకు వేతనాలు చెల్లించడం, పనులకు అవసరమైన సామాగ్రి ఖర్చులో 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించడం, కార్మికులకు ఉపాధి చూపించకపోతే వారికి నిరుద్యోగ భృతి ఇవ్వడం, తదితర విషయాలు చట్టంలో పొందపరిచి ఉన్నాయని గుర్తు చేశారు. అయితే కొత్త చట్టం ప్రకారం కూలీలకు సంవత్సరంలో 125 రోజులు పని కల్పించడం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులను కేటాయించడం, కేంద్ర ప్రభుత్వ నిధుల కేటాయింపుల కంటే అదనంగా ఉన్న పక్షములో ఆ అదనపు ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తన అవసరాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని రూపొందించుకోవాలని జి రామ్ జి స్కీమ్ లో ఉన్నదని తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోటు బడ్జెట్ ఉండడం, అభివృద్ధికి నిధుల కొరత ఉండడంతో కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడి బడ్జెట్ కేటాయింపులు చేసుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రామ్ దాస్ , షేక్షావలి భాషా విశ్వనాథ్ గోపి రామంజి నారాయణ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్ బాధితునికి ఆర్థిక సహాయం అందజేత..



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:- హిందూపురం పట్టణం సత్యనారాయణ పేటలో ఉన్నటువంటి అంజి కి గత కొంతకా లంగా బ్రైన్ ట్యూమర్ తో బాధపడుతున్న కారణంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఏర్పడిన వారధి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.15000 ఆర్థిక సహాయాన్ని జనసేన నాయకులు నిమ్మకాయల రాము, డి ఆర్ జి శ్రీకాంత్ అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మకాయల రాము మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో ఇప్పటికే చాలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ముందు ఇంకా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేకే రవీంద్ర, మల్లెపూల మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు పాఠశాలలో రామానుజన్ జయంతి వేడుకలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తూరు లో గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి నిజ జీవితంలో మ్యాథ్స్ సంబంధం ఉంటుందని మ్యాథ్స్ పట్ల భయాన్ని వీడి ఇష్టంతో సాధన చేసినట్లయితే చరిత్ర సృష్టించగలరని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు అలివేలు మంగ, మల్లారెడ్డి, రామాంజనేయులు, కృష్ణ మరియు శివాని భాయ్ లు మాట్లాడుతూ విద్యార్థులు మ్యాథ్స్ను సంబంధించిన ప్రాజెక్టులు, భవిష్యత్తులో గణితం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. అలాగే కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ గోవిందప్ప , రామాంజినేయులు, ఊరు బావి నరసింహులు, ఊరు బావి ఎర్రిస్వామి, స్థానిక ప్రభుత్వ ఉన్నత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జగనన్న జన్మదిన వేడుకలు



తలుపుల, మేజర్ న్యూస్: మండలంలోని గ్రామాల్లో గంజివా రిపల్లి, వేమలగొంది, వేపమానిపేట, ఈదులకుంట్లపల్లి లో అపర బహిరధుడు, పేదల పెన్నిధి, జనహృదయనేత మహాత్మా గాంధీ కలలగన్న గ్రామ స్వరాజ సచివాలయాల రూపకర్త రైతు బాంధవుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను తలుపుల వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ చింతకుంట కృష్ణారెడ్డి డీకే బాబు ఆధ్వర్యం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధి లోని పలు గ్రామాల్లో వైఎస్సార్సీపీ నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తలుపుల మండల కన్వీనర్ చింతకుంట కృష్ణారెడ్డి (డీకే బాబు) కేక్ కటింగ్ చేసి మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తలుపుల మండల కన్వీనర్ చింతకుంట కృష్ణారెడ్డి (డీకే బాబు) మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసుడు ప్రజలు మెచ్చిన నాయకుడు విదికి కూడా తలవంచని దీరుడు, తిరుగులేని పోరాటాల యోధుడు మన పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికి ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మన అందరి నాయకుడు జగనన్న జన్మదిన వేడుకలు మన తలుపుల మండల గ్రామాలలోని కాదు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో ఒక పండగ వాతావరణంలా ఘనంగా నిర్వహించుకుంటున్నారని తెలియజేశారు.

## పంచాయతీ బై ఫర్గేషన్ 11 నుంచి 16కు ప్రపోజల్

### ఎంపీడీవో రామారావు



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 22:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ బై ఫర్గేషన్ ఆదేశాల మేరకు మండలంలోని 11 పంచాయతీల నుండి 16 గ్రామపంచాయతీలుగా ఆయా పంచాయతీల తీర్మానాల ద్వారా మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం అధికారి రామారావుకు ప్రపోజల్ వచ్చినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకెళితే హేమావతి పంచాయితీ నందు బై ఫర్గేషన్ తీర్మానాల ప్రకారం కెంకెర గ్రామం పంచాయతీ కేంద్రంగా, గునేపల్లి పంచాయితీ కేంద్రంగా తీర్మానం, తమ్మడేపల్లి పంచాయతీ నుండి గౌడనకుంట గ్రామపంచాయతీ కేంద్రంగా తీర్మానం, శివరం నుండి పేలుబండ లేదా కరే కళ్ళ హట్టి తీర్మానం, హాలుకూరు నుండి ఉదుగురు పంచాయతీ కేంద్రంగా తీర్మానం, ఆయా పంచాయతీల నుండి వచ్చిన తీర్మానాలను జిల్లా ఉన్నత అధికారులకు తీర్మానాలను పంపిస్తున్నట్లు ఎంపీడీవో రామారావు తెలియజేశారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి



**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని సిరికోళం గ్రామానికి చెందిన వెంకటరమణ (39) అనే మహిళ అనారోగ్య సమస్యలు భరించలేక సోమవారం ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఎస్సై రంగడు యాదవ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు కడుపు నొప్పి ,వివాహం కాలేదని బాధపడుతూ ఎవరూ లేని సమయంలో ఇంటిదగ్గర ఆత్మహత్య చేసుకుంది. తండ్రి హనుమంతప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని

## యధావిధిగా కొనసాగించాలి

### – అనంతపురం జిల్లా వామపక్ష నాయకుల డిమాండ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని... పేరు మార్చి, కూలీలకు అందాల్సిన ప్రయోజనాలను దూరం చేస్తే కేంద్ర ప్రభుత్వానికి తగిన మూల్యం తప్పదని అనంతపురం జిల్లా వామపక్ష నేతలు హెచ్చరించారు. వామపక్షాల రాష్ట్ర పిలుపుమేరకు. వామ పక్ష రాష్ట్ర పార్టీల పిలుపులో భాగంగా సోమవారం నగరంలో టవర్ క్లాక్ వద్ద జిల్లా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్ర కుమార్ ,సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, ఎస్ యు సి ఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైంది పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీరం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందన్నారు.యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి బి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించింది ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమి ఉండదన్నారు. వేతనాలు పెరుగుదల పని దినాల తెంపు సవ్యంగా లేకపోవడం సగటు వేతనం రూ. 240 తగ్గించడం జరిగిందనీ,ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసింది చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తున్నది అందువల్ల రాను రాను పని అనే గ్యారెంటీ అనేది తీసేస్తారేమో అని అనుమానం కూడా ఉందన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90% నిధులు రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది వేతనాలు కూడా ఇంతకు మునుపు వస్తున్న రూ. 260 రూపాయల సగట వేతనం కాకుండా 240 రూపాయల సగటున వచ్చే విధంగా కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణయ్య, రాజేష్ ,కుళ్లాయిస్వామి చిరంజీవి పెద్దయ్య, నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, రాప్తాడు మండల కార్యదర్శి నరేష్ ,సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు, సమితి సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరును కొనసాగించాలని

## సిపిఐ డిమాండ్



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఆగస్టు 25వ తేదీ 2005 సంవత్సరంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రారంభించిన నాటి యుపిఎ ప్రభుత్వం ఇందుకు ఆనాటి కమ్యూనిస్టు పార్టీల పార్లమెంటు సభ్యులు మద్దతుతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అయితే నేడు కేంద్ర ప్రభుత్వం ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ విబి జీ రాంజీ అనే పేరును పెట్టి ఈ చట్టాన్ని తొలగించి ఒక పథకంగా మార్చడం దుర్మార్గమని తెలిపారు. గతంలో ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులను భరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు 10% నిధులు భరించేదని నేడు ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులను భరించాల్సిన పరిస్థితి దాపురించింది. అయితే రాష్ట్రాల పైన ఈ భారాలను మోపడం దుర్మార్గమని గతంలో మాదిరిగానే ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించి నిధులను గతం మాదిరిగా కేటాయించాలని పేదలకు, గ్రామీణ కూలీలకు, రైతులకు నష్టదాయకం కలిగించే విధానాలను అనుసరిస్తుందని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్ఐ అమరేంద్ర కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హిందూపురం సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు డి బాబు, చౌలూరు రవికుమార్, చలపతి, సమీవుల్లా, నౌషాద్ శ్రీనివాసులు, చాంద్ బాషా, ముత్యాలప్ప, ఇమ్రాన్, లింగప్ప, శివ, కిషోర్, మురుగన్ తదితరులు పాల్గొన్నారు.